CELEBRATING 11TH YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 112 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ ఆదివారం 28 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE : 112 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SUN 28 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur





## ఇక్కడికి వచ్చిన ప్రతిసారి నాకు ఆనందంగా ఉంటుంది

- గండిపేటలో ఎన్టీఆర్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ వార్షికోత్సవ కార్యక్రమం
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు
- గండిపేటతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న వైనం
- పేద, అనాథ పిల్లలకు అండగా నిలిచేందుకే ఎన్టీఆర్ ట్రస్ట్ ఏర్పాటు అని వెల్లడి
- సంస్థల నిర్వహణ ఘనత నారా భువనేశ్వరిదేనన్న ముఖ్యమంత్రి

పెన్ పవర్ డెస్క్:పేద, అనాథ పిల్లలకు ఉన్నత విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలనే గొప్ప సంకల్పంతోనే ఎన్టీఆర్ ట్రస్ట్‌ను స్థాపించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సమాజ సేవలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ సంస్థలు నేడు ఎంతో మంది విద్యార్థులకు అండగా నిలుస్తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్ గండిపేటలోని ఎన్టీఆర్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ వార్షికోత్సవ కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా గండిపేటతో తనకున్న అనుబంధాన్ని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. "గండిపేటకు వచ్చినప్పుడల్లా నాకు చాలా

వివరాలు 2లో..



'రప్పా రప్పా నరుకుతాం' అంటే..

## రఫ్ఫాడిస్తాం

### వైసీపీ శ్రేణులకు అనిత వార్నింగ్



- ప్రపంచంలో ఎక్కడైనా పుట్టినరోజు కేకులను వేటకొడవళ్లు, తల్వార్లతో కట్ చేస్తారా? అని ప్రశ్నించిన అనిత
- జగన్ ఆదేశాల మేరకే జంతు బలులు జరిగాయని ఆరోపణ
- టీనేజ్ పిల్లలను ఉన్మాదులుగా చేసే ప్రయత్నం జరుగుతోందని మండిపాటు
- తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలని సూచన

పెన్ పవర్ డెస్క్:రాజకీయ ముసుగులో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్మాదపు చర్యలుకు దిగుతున్నారంటూ రాష్ట్ర హోం మంత్రి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పుట్టినరోజు వేడుకల పేరుతో సమాజంలో హానికరమైన సంప్రదాయాలను ప్రోత్సహించడం గర్హనీయమని ఆమె పేర్కొన్నారు.

వివరాలు 2లో..

## జగన్ ఫ్లెక్సీకి మళ్లీ జంతుబలి..

### ఏడుగురిని అరెస్ట్ చేసి విచారిస్తున్న పోలీసులు

- మేకపోతును బలి ఇచ్చి.. ఫ్లెక్సీకి రక్తాభిషేకం చేసిన వైసీపీ శ్రేణులు
- చోడవరం గ్రామంలో ఏడుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- దీని వెనుక ఎలాంటి ఉద్దేశాలు ఉన్నాయనే కోణంలో విచారణ




తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం చోడవరం గ్రామంలో చోటుచేసుకున్న ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. వైసీపీ శ్రేణులు హద్దులు దాటి వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు దారి తీసింది. నిన్న రాత్రి వైసీపీ అధినేత జగన్ ఫ్లెక్సీ ముందు మేకపోతును బలి ఇచ్చి, ఆ రక్తంతో ఫ్లెక్సీకి అభిషేకం చేయడం తీవ్ర సంచలనంగా మారింది. '2029 గంగమ్మ జాతర రప్పారప్పా' అంటూ వీరు నినాదాలు చేశారు. అంతేకాదు, వీడియోలు

వివరాలు 2లో..



## రెండు సెకన్లలో 700 కి.మీ. వేగం...

### రవాణా టెక్నాలజీలో చైనా సంచలనం!

- మాగ్లెవ్ టెక్నాలజీలో చైనా సరికొత్త ప్రపంచ రికార్డులు
- కేవలం రెండు సెకన్లలో గంటకు 700 కి.మీ వేగం అందుకున్న రైలు
- మరో ప్రయోగంలో గంటకు 800 కి.మీ వేగంతో దూసుకెళ్లిన మోడల్
- నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ డిఫెన్స్ టెక్నాలజీ ఆధ్వర్యంలో పరీక్షలు
- హైపర్‌లూప్, ఏరోస్పేస్ రంగాల్లో ఈ టెక్నాలజీ వినియోగంపై దృష్టి
- జపాన్ పేరిట ఉన్న పాత రికార్డులను అధిగమించిన చైనా

పెన్ పవర్ డెస్క్:రవాణా టెక్నాలజీలో చైనా మరోసారి ప్రపం చాన్ని నివ్వెరపరిచింది. అత్యంత వేగవం తమైన మాగ్నెటిక్ లెవిటేషన్ (మాగ్లెవ్) రైళ్ల ప్రయోగాల్లో సరికొత్త ప్రపంచ రికార్డులను నెలకొల్పింది. కేవలం రెండు సెకన్ల వ్యవధి లోనే గంటకు 700 కిలోమీటర్ల వేగాన్ని అందుకుని ఒక రికార్డు సృష్టించగా, మరో ప్రయోగంలో గంటకు

వివరాలు 2లో..

## రాజధాని రైతు హఠాన్మరణం...

### రైతు కుటుంబ సభ్యులకు సీఎం చంద్రబాబు ఫోన్



- రాజధాని రైతు దొండపాటి రామారావు ఆకస్మిక మృతి
- మంత్రి నారాయణ సమావేశంలో గుండెపోటుతో కుప్పకూలిన వైనం
- మృతుడి కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడిన సీఎం చంద్రబాబు
- ప్రభుత్వపరంగా ఆదుకుంటామని కుటుంబానికి భరోసా
- కుటుంబానికి అండగా ఉండాలని మంత్రి, ఎమ్మెల్యేకు సీఎం ఆదేశం

వివరాలు 2లో..

## ఆ పథకం రద్దు చేసి పేదల కడుపు కొట్టారు

- ఢిల్లీలో సీడబ్ల్యూసీ సమావేశం.. హాజరైన సోనియా, రాహుల్, రేవంత్ రెడ్డి
- ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి పేదల కడుపు కొట్టిందని ఆగ్రహం
- దేశంలో ప్రజాస్వామ్యం సంక్షోభంలో ఉందని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి పేదల కడుపు కొట్టిందని ఆరోపించారు.

వివరాలు 2లో..

## జగన్, కేసీఆర్ ఎప్పుడైనా చర్చలు జరిపారా?

- జగన్, కేసీఆర్ ఒకరింటికి మరొకరు వెళ్లి విందు భోజనాలు తిన్నారన్న జగ్గారెడ్డి
- ఇరు రాష్ట్రాల సమస్యలపై ఏనాడైనా చర్చలు జరిపారా అని ప్రశ్న
- వైజాగ్ స్టీల్ ప్లాంట్ పై జగన్ ఎందుకు మాట్లాడటం లేదన్న జగ్గారెడ్డి



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ప్రపంచానికి దిక్సూచి చైనా

సోవిట్ సోషలిస్ట్ నమూనా పతనం అనేది చైనా కమ్యూనిస్టు పార్టీ(సిపిసి)లో పెద్ద చర్చకు దారితీసింది. సిపిసి నాయకత్వం సోవియట్ మోడల్‌ని అనుసరించకుండా మార్క్సిస్ట్ సిద్ధాంతాన్ని, చైనాస్థానిక పరిస్థితులకు వర్తింపజేసే సోషలిస్టు నమూనాను ఎంచుకుంది. "చైనా లక్షణాలతో కూడిన సోషలిజం" అనే విధానాన్ని ఎంచుకుంది. అంటే మార్క్సిజం- లెనినిజం సిద్ధాంతం వెలుగులో చైనా దేశీయ లక్షణాలతో కూడిన సోషలిజం నమూనాను అమలు చేయాలని సిపిసి నిర్ణయించు కుంది. భారతదేశానికి స్వాతంత్రం 1947 ఆగస్టు 15న వచ్చింది. పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా 1, అక్టోబర్ 1949లో ఏర్పడింది. మన స్వాతంత్రం తర్వాత రెండు సంవత్సరాల 35 రోజులకు చైనా ప్రజా రిపబ్లిక్ ఏర్పడింది. రెండు దేశాలకు అనేక పోలికలు ఉన్నాయి. కానీ చైనా అమెరికాను సవాలు చేస్తుంది. ప్రపంచ జీవన వ్యయ పోలిక (పిపిపి)ని అనుసరించి అమెరికాను చైనా అధిగమించింది. అనేక రంగాలలో అమెరికాను చైనా దాటిపోయింది. కానీ భారత్‌లో దారిద్ర్యం, ఆకలి, అన్నదాతల ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభం, నిరుద్యోగం, కాలుష్యం, పౌష్టికాహార లోపం, వెనక బాటుతం, విద్యారంగ దుస్థితి, పెచ్చరిల్లుతున్న నేరాలు, అనేక అసమానతలు తాండవిస్తున్నాయి. చైనా అత్యున్నత నాయకుడు డెంగ్ సియావో పింగ్ 1978లో ప్రారంభించిన "ఓపెనింగ్ అప్" కీలకమైన సంస్కరణలు చైనా సమగ్ర స్వరూపాన్ని సమూలంగా మార్చి వేశాయి. చైనా 85 కోట్ల మంది ప్రజల దారిద్ర్యాన్ని రూపుమాపింది. వారి ఆర్థిక సమగ్ర జీవన పరిస్థితులని సమూలంగా మార్చింది. ఇది ప్రపంచ మానవ అభివృద్ధిలో అసాధారణమైనది. 30 ఏండ్ల క్రితం ఆదేశ జనాభాలో 66శాతం ప్రజలు అత్యంత పేదరికంలో జీవించారు. అలాంటిది 2020 నాటికి చైనా ఆ దేశంలోని దారిద్ర్యాన్ని సంపూర్ణంగా నిర్మూలిం చింది. మొత్తం ప్రపంచ మానవాళి చరిత్రలో చైనా ప్రజల పేదరిక నిర్మూలన చారిత్రాత్మకమైన ఘట్టం. ఆశ్చర్యకరమైనదనీ ప్రపంచ ప్రముఖులు వర్ణిస్తున్నారు. అనేక దశాబ్దాలుగా ఆటోమొబైల్‌ను ఏలిన అమెరికా పచ్చిమయూరప్ ఆటో ఇండిస్టీ చైనా పోటీకి బీటలు బారుతోంది. మొత్తం ప్రపంచ ఉత్పత్తిలో..స్టీల్ ఉత్పత్తిలో 53.9శాతం, సిమెంట్ ఉత్పత్తిలో 51.1శాతం, ఫెర్టిలైజర్స్, కెమికల్స్ లో 20- 30శాతం ఒక్క చైనాయే ఉత్పత్తి చేస్తున్నది. ప్రపంచంలోనీ హై స్పీడ్ రైల్ లైన్ మొత్తంలో ఒక్క చైనా 66శాతం కలిగి ఉంది. ప్రపంచ భారీ ఓడల నిర్మాణంలో చైనా ఒకటే 51శాతం నిర్మిస్తోంది. ప్రపంచ సముద్ర జలాల్లోకి వెళ్లే కొత్త భారీ ఓడల్లో సగం చైనా నిర్మించినవే. అవి కూడా ఏ దేశం నిర్మించనంత చౌకగా, నాణ్యంగా, గొప్ప సాంకేతికతతో చైనా నిర్మిస్తున్నది. రెండు దశాబ్దాల క్రితం ఓడల నిర్మాణంలో చిరునామాలేని చైనా దెబ్బకు అమెరికా పశ్చిమ యూరప్ షిప్ బిల్డింగ్ పరిశ్రమ కూలిపోగా, సౌత్ కొరియా జపాన్‌లు ఎదురీదుతున్నాయి. ఇండియా ఎక్కడో అడుగున ఉంది. సముద్ర జల రవాణాను వ్యూహాత్మకంగా విప్లవాత్మకంగా మార్చింది చైనా. అమెరికాను చైనా అనేక రంగాల్లో అధిగమించింది. మొత్తం ప్రపంచ ఉత్పత్తిలో 30 శాతం కేవలం చైనాదే అంటే ఆ దేశ ప్రగతి ఎంత వేగంతో సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. ప్రపంచంలో ఆధిపత్యంలేని, అందరికీ సమానమైన న్యాయమైన బహుళ ధ్రువ ప్రపంచ వ్యవస్థ నిర్మాణం కొరకు, మంచి మార్పుల కోసం ఒక ప్రభల శక్తిగా చైనా నిలబడింది. అమెరికా ఇంగ్లాండ్ పశ్చిమ యూరోప్, జపాన్ లాంటి ఆధిపత్య వలసవాదానికి పూర్తి వ్యతిరేకమైన ఒక బలమైన మృదువైన శక్తిగా దక్షిణ ఆఫ్రికా ఖండ, దక్షిణ అమెరికా, ఆసియా, పశ్చిమ ఆసియా, సెంట్రల్ ఆసియా దేశాలతో కలిసి నిలబడింది. మానవీయ జీవన విలువల ప్రమాణాన్ని నిర్ణయించడం కోసం ప్రపంచంలో ఎక్కడా లేని "సోషల్ క్రెడిట్ సిస్టం(ఎస్‌సిఎస్)" ను చైనా నెలకొల్పింది. 700 మిలియన్ల ఫేషియల్ రికగ్నిషన్‌ను గుర్తించే శక్తివంతమైన కెమెరాలు దేశ ప్రజలతో పాటు, ఇతర దేశాల పర్యాటకులను పర్యవేక్షించి నియంత్రిస్తున్నాయి. చైనా తన ప్రజల్లో సామాజిక సామరస్యాన్ని నెలకొల్పుతున్నది. నేరాల రేటు గణనీయంగా పడిపోయింది. గత రెండు దశాబ్దాలుగా ప్రపంచంలో సురక్షితమైన దేశంగా గత రెండు దశాబ్దాల్లో చైనా మొదటి శ్రేణిలో నిలుస్తున్నది. 1990లో చైనా 170 పట్టణాలను కలిగి ఉండేది. నేడు అవి 700లకు పెరిగాయి. 17 మెగా సిటీలున్నాయి. షెన్జెన్ అనే ఒక చిన్న చేపలు పట్టే పట్టణం నేడు ప్రపంచానికి సిలికాన్ వాలీగా మారింది. డెంగ్ సియాఓ పింగ్ 'ఓపెనింగ్ అప్' చేసిన నాలుగు దశాబ్దాలలోనే చైనాలో ప్రపంచ మానవాళిని సమ్మోహన పరిచేలా, కండ్లు మిరుమిట్లు గొలిపేలా, అద్భుతమైన అభివృద్ధి జరిగింది. వీటన్నింటికీ ఒక్కటే సమాధానం. చైనాను అన్ని రంగాలలో ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దాలనే దృఢమైన సంకల్పం గల విప్లవాత్మక నాయకత్వానికి ఆ కీర్తి దక్కుతుంది. డెంగ్ సియాఓ పింగ్ "ఓపెనింగ్ అప్"తో, అమెరికా, పశ్చిమ, వివిధ దేశాల పెట్టుబడి దారులు చౌకైన శ్రమను కొల్లగొట్టడంకై తమ పరిశ్రమలన్నీ చైనాకు తరలించాయి. షరతు ప్రకారం కీలక సాంకేతికతలన్నీ చైనా గుప్పిట్లోకి వచ్చాయి. చైనా ప్రపంచ ఫ్యాక్టరీగా మారింది. ప్రపంచ ప్రజలు వినియోగించే 30శాతం పైగా వస్తువులు చైనా దేశానివే అంటే అతిశయోక్తి కాదు. చైనా విద్యుత్ వినియోగం చూస్తే కండ్లు తిరిగిపోతాయి. అమెరికా, యూరోపియన్ యూనియన్, ఇండియా, రష్యా, జపాన్ అన్నీ కలిసి ఎంత వినియోగిస్తాయో అంతకంటే ఎక్కువ కరెంటును చైనా వినియోగిస్తుంది. చైనా హైడ్రో పవర్ దాని పరిశ్రమకు వెన్నెముకగా ఉంది. 436 గిగా వాట్ కెపాసిటీ ప్రపంచంలోనే అతి పెద్దదిగా ఉంది. త్రీ గార్జెస్ డ్యామ్ ఒకటే 22,500 మె.వా. కాలుష్య రహిత విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నది. ప్రపంచంలోనే అతిపెద్ద, తన రికార్డును తానే తిరగరాస్తున్న చైనా త్రీ గార్జెస్ కంటే రెండింతల పెద్ద "మెడోగ్ హైడ్రో పవర్ స్టేషన్" (60 వేల మె.వా.)నిర్మాణం ప్రారంభించింది. ప్రకృతి హితమైన "నూతన ఉత్పత్తి శక్తులను నిర్మించడమే చైనా ఏకైక లక్ష్యంగా ఉంది". బొగ్గు విద్యుత్ వినియోగం ఇప్పటికీ గణనీయమైన 58శాతం అయినప్పటికీ, వేగంగా బొగ్గు ఆధారిత విద్యుత్తును తగ్గిస్తున్నది. న్యూక్లియర్ ఫ్యూజన్(కేంద్రక సంలీనం)తో సూర్యుడిలోని స్వచ్ఛమైన విద్యుత్తు ఉత్పత్తి ప్రక్రియను ఒక ఫ్యాక్టరీ రూపంలో చైనాలో నిర్మిస్తోంది. అది పూర్తయితే ప్రకృతికి హానిలేని అనంతమైన విద్యుత్తు అందుబాటులోకి వస్తుంది. ఇలా చైనా నూతన ఉత్పత్తి శక్తులను భారీ ఎత్తున అభివృద్ధి చేస్తోంది.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భవిష్యత్తు అవసరాలకు సరిపడా విద్యుత్తును ఉత్పత్తి చేయడం చైనా లక్ష్యంగా పెట్టుకుంది. 2025కు 200 టెర్రావాట్ హావర్, 2030 కల్లా 600 టెర్రవాట్ విద్యుత్తును ఉత్పత్తి చేయాలని చైనా లక్ష్యం. ఒక్క 2024 లోనే చైనా 429 గిగా వాట్ విద్యుత్తును కొత్తగా చైనా ఉత్పత్తి చేసింది. కానీ ఇదే సమయంలో అమెరికా 51 గిగా వాట్ విద్యుత్తును మాత్రమే ఉత్పత్తి చేసింది. ఆర్టిఫిషియల్‌ఇంటలిజెన్స్(ఎఐ)డేటా సెంటర్లు, సూపర్ కంప్యూటర్లకు నిరంతర విద్యుత్తు భారీ ఎత్తున అవసరం. ఏఐ రేసులో అమెరికా కంటే అన్ని దేశాల కంటే ముందున్న చైనా, గెలుపు దిశగా వేగంగా అడుగులు వేస్తున్నది. 2024లో చైనా 9,852 టిడబ్ల్యూహెచ్ విద్యుత్తును వినియోగించింది. అంటే.. ఆసియా ఖండంలోని మొత్తం దేశాల విద్యుత్ డిమాండ్‌లో సగానికి పైగా ఒక్క చైనానే వినియోగించింది. 2025 చివరి నాటికి 10,498 టిడబ్ల్యూహెచ్‌కి చేరుకుంటుంది.

సాంకేతిక రంగంలో అత్యున్నత స్థాయి ఇన్నోవేషన్ డెవలప్‌మెంట్ ప్రాతిపదికగా 2024లో చైనా ప్రభుత్వం పరిశోధనలకు 570 బిలియన్ డాలర్లు కేటాయించింది. సాఫ్ట్‌వేర్ నుండి హార్డ్‌వేర్‌తో రోబోట్ల ద్వారా అన్ని రంగాలలో మార్కెట్‌కు అనుగుణమైన బిజినెస్ మోడల్ తయారీ కొరకు కొత్త భాగస్వాములు, పెట్టుబడిదారులతో కూడిన ఉత్పత్తి కార్యకలాపాలను చైనా ప్రారంభించింది. ఇప్పటికే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో రెండువందల కంపెనీలు పనిచేస్తున్నాయి. ప్రపంచంలోనే పేరెన్నికగన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీలు చైనాలో ఐదు వేలు ఉన్నాయని ఆ దేశ ప్రభుత్వం ప్రకటించింది. చైనా అభివృద్ధి నమూనా అనేది ఇతర దేశాలకు గుడ్డిగా ఎగుమతి చేసే సార్వత్రిక నమూనా కాదని సిపిసి నాయకత్వం కుండబద్దలు కొట్టినట్టు చెపున్నది. ప్రతి దేశం తన దేశీయ (శీతోష్ణస్థితి, భౌగోళిక, సాంస్కృతిక, జీవవైవిద్య, వాతావరణ, చరిత్ర) అనేక పరిస్థితు లకు అనువైన వైవిద్యపూరితమైన విధంగా నిర్ణయించుకోవాలని, గుడ్డిగా అనుసరించవద్దని సిపిసి పేర్కొంటున్నది. చైనా ప్రతియేటా ఏడు మిలియన్ల కాలేజీ గ్రాడ్యుయేట్లను ఉత్పత్తి చేస్తుంది. చైనాలో ఎస్‌టిఈఎం (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీ రింగ్, మ్యాథ్స్) విద్యార్థులు ప్రతియేటా ఐదు మిలియన్ల మంది బయటికి వస్తున్నారు. అమెరికాలో కేవలం ఎనిమిది లక్షల మంది ఎస్‌టిఈఎం విద్యార్థులు తమ విద్యను పూర్తి చేసుకుంటున్నారు. ఒక మిలియన్ విద్యార్థులు చైనా కమ్యూనిస్టు పార్టీలో చేరుతున్నారు. పార్టీ సభ్యుల ఎన్నిక ప్రక్రియ అత్యంత పోటీతో కూడుకుని ఉంటుంది. మార్క్సిజం పట్ల సైద్ధాంతిక నిబద్ధత, అత్యంత ప్రతిభ, కష్టపడి పని చేసే విలువలతో కూడిన మచ్చలేని వారిని సిపిసి ఎన్నుకుంటుంది. చైనా వ్యవసాయ పరిశ్రమలో ప్రపంచ ప్రమాణాలతో కూడిన ఆధునీకరణ (మోడ్రనైజేషన్) 2012లో 57 శాతం అయితే, 2021లో 72 శాతానికి చేరింది. ఎరువులు, పురుగుమందులు చల్లడం, ట్రాక్టర్లు దున్నడం, నాట్లు వేయడం మనుషులు లేకుండా స్వయం చాలిత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) అత్యాధునిక సాంకేతిక యంత్రాలతో జరుగుతున్నది. శిలాజ ఇంధనాలు లేని, స్వచ్ఛమైన బ్యాటరీ విద్యుత్తుతో నడిచే స్వయం చాలిత యంత్రాల ఉత్పత్తి మమ్మరంగా జరుగుతుంది. డ్రైవర్ లేకుండా వరి నాటు పెట్టే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యంత్రం రోజుకు 17 ఎకరాలకు పైగా ఖచ్చితమైన కొలతతో నాటు వేస్తుంది. డ్రైవర్ లేకుండా "బైడు సాటిలైట్"తో నడిచే ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు పూర్తి ఆటోమేటెడ్ (స్వయం చాలితమైన)వి సాధారణ ట్రాక్టర్ల కంటే 50శాతం అధిక సామర్థ్యం కలవి. నిపుణులైన మనుషుల కంటే కూడా దీని వ్యవసాయ పని నిర్వహణ కచ్చితత్వంతో కూడుకొని ఉంటుంది. చైనాలో నేడు ధాన్యం తలసరి ఉత్పత్తి అంతర్జాతీయ స్థాయిని దాటింది. ం

# 'రప్పా రప్పా నరుకుతాం' అంటే.. రఫ్ఫాడిస్తాం

- మొదటి పేజీ తరువాయి

వైసీపీ అధినేత జగన్ పుట్టినరోజు వేళ కార్యకర్తలు జగన్ ఫ్లెక్సీ వద్ద మేకను బలివ్వడంపై ఆమె మండిపడ్డారు.నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సాధారణంగా పుట్టినరోజు అంటే అన్నదానం చేయడం, రోగులకు పళ్ళు, రొట్టెలు పంచడం, రక్తదానం చేయడం లేదా గుడిలో పూజలు నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాలు చేస్తారు. కానీ వైసీపీ నాయకులు దీనికి భిన్నంగా రౌడీయిజానికి బలాన్ని ఇచ్చేలా ప్రవర్తిస్తున్నారు. కేక్ కట్ చేయడానికి చిన్న ప్లాస్టిక్ కత్తి వాడటం మన సంప్రదాయం. కానీ వైసీపీ శ్రేణులు కొడవళ్ళు, వేటకొడవళ్ళు, పెద్ద పెద్ద కత్తులతో కేక్ కట్ చేస్తూ భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని మండిపడ్డారు. "రప్పా రప్పామని నరుకుతాం.. 2029లో ఇదే రిపీట్ అవుతుంది" అంటూ నినాదాలు చేయడం వారి నేరపూరిత ఆలోచనలకు అద్దం పడుతోందని అన్నారు. వేడుకల పేరుతో ఇష్టానుసారంగా టపాసులు కాల్చుతుంటే, ఇబ్బంది కలిగి పక్కకు వెళ్లమని కోరిన ఒక గర్భిణీ స్త్రీని కడుపుపై కాలితో తన్నడం వారి ఉన్మాదానికి పరాకాష్ఠ అని దుయ్యబట్టారు. కళ్యాణదుర్గం, ఉరవకొండ, సింగనమల, రాప్తాడు, కుప్పం వంటి 10కి పైగా నియోజకవర్గాల్లో ఒకే రోజు, ఒకే తరహాలో జంతు బలులు, రక్తాభిషేకాలు జరిగాయంటే.. ఇది జగన్ ఆదేశాల మేరకు జరిగిన వ్యవస్థీకృత నేరమేనని స్పష్టమవుతోందని ఆరోపించారు. మాజీ మంత్రులు పక్కనే ఉండి ప్రోత్సహిస్తుంటే, కార్యకర్తలు మేకల తలలు నరికి సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా వైసీపీ నేతలు రోజురోజుకు మరింత దిగజారుతున్నారని విమర్శించారు. టీనేజ్ పిల్లలను రెచ్చగొట్టి, సైకోలు, ఉన్మాదుల్లా మార్చే ప్రయత్నం జరుగుతోందని, ఇది చాలా ప్రమాదకర ధోరణి అని హెచ్చరించారు. కనీసం పిల్లల తల్లిదండ్రులైనా తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని సూచించారు.

వైసీపీ శ్రేణులు ఎలాంటి తప్పులు చేసినా ఆ పార్టీ నాయకుడు జగన్ నోరు తెరిచి వాటిని ఖండించడం లేదని అనిత తీవ్రంగా తప్పుబట్టారు. ఆస్తి కోసం సొంత తల్లి, చెల్లెలిపై కేసులు పెట్టిన వ్యక్తి మీ పిల్లలను రక్షిస్తాడా? అని ప్రశ్నించారు. తమ పార్టీ నేతల తప్పులను తప్పుగా చెప్పే నైతిక ధైర్యం జగన్‌కు లేదా? అని నిలదీశారు. రాష్ట్ర శాంతి భద్రతలకు భంగం కలిగించే ఇలాంటి చర్యలను ప్రభుత్వం సహించదని స్పష్టం చేశారు.

"ఇక్కడ అధికారంలో ఉన్నది చంద్రబాబు గారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు. రోడ్ల మీద కత్తులు, కొడవళ్లు పట్టుకుని

"రప్పా రప్పా నరుకుతాం" అని తిరిగే ఉన్మాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టం. ఫ్లెక్సీలపై రక్తాభిషేకాలు చేసిన ప్రతి ఒక్కరి జాతకం మా దగ్గర ఉంది. గతంలోలాగా ముసుగులేసి దాచడం కాదు.. ప్రతి నేరస్థుడిని రోడ్డు మీద నిలబెట్టి ప్రజలకు చూపిస్తాం. రౌడీయిజం చేస్తామంటే మా డిపార్ట్మెంట్ సిద్ధంగా ఉంది. ఇప్పటికే రౌడీ షీటర్లను రోడ్ల మీద నడిపిస్తున్నాం. పరిస్థితి విషమిస్తే, అరాచక శక్తులను రాష్ట్ర బహిష్కరణ చేయడానికి కూడా వెనుకాడం. ముఖ్యమంత్రి గారి ఆదేశాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. మీ బిడ్డలకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని మేము 'స్కిల్ డెవలప్మెంట్' సెంటర్లు పెడుతుంటే, జగన్ వారి చేతికి కత్తులు ఇస్తున్నారు. రప్పా రప్పా అని గీత దాటితే కటకటాలు తప్పవు" అని హెచ్చరించారు.

# జగన్, కేసీఆర్ ఎప్పుడైనా చర్చలు జరిపారా?

ఏపీ, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రులు జగన్, కేసీఆర్‌పై తెలంగాణ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విమర్శలు గుప్పించారు. గతంలో కేసీఆర్ జగన్ ఇంటికి వచ్చి చేపలు తిన్నారని, జగన్ హైదరాబాద్‌లో కేసీఆర్ ఇంటికి వచ్చి కోడికూర తిన్నారని అన్నారు. అయితే, సీఎం రేవంత్ రెడ్డి ఇలా దిగజారి వ్యవహరించరని చెప్పారు. ఇరు రాష్ట్రాల సమస్యలపై గతంలో జగన్, కేసీఆర్ ఎప్పుడైనా చర్చలు జరిపారా? అని ప్రశ్నించారు. వారిని మీడియా ప్రతినిధులు ఎందుకు ప్రశ్నించడం లేదని అడిగారు. రెండు రాష్ట్రాలు బాగుండాలనేదే తన ఆకాంక్ష అని చెప్పారు. ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను ఉన్నతస్థాయిలో చర్చించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నీటి ప్రాజెక్టులు, కేటాయింపుల వంటి అంశాలపై సీఎంలు ప్రత్యక్షంగా కూర్చుని చర్చించాలన్నారు."విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు. ప్రజల భాగస్వామ్యంతో ఉక్కు కర్మాగారం ఏర్పాటు అయ్యింది. 1970లో ఇందిరాగాంధీ పార్లమెంటులో ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. రూ.14,000 కోట్లు వ్యయం చేసి స్థాపించిన ఫ్యాక్టరీ వల్ల విశాఖపట్నం అభివృద్ధి చెందింది. వేలు, లక్షల కుటుంబాలు ఉక్కుపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఆనాటి ఉద్యమం కారణంగా ఎంతోమంది నాయకులుగా ఎదిగారు. వెంకయ్య నాయుడు కూడా ఉద్యమం ద్వారా జాతీయ స్థాయి నేతగా అవతరించారు" అని జగ్గారెడ్డి చెప్పారు."యూపీఏ ప్రభుత్వంలో నష్టాలను భర్తీ చేస్తూ విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడుతూ వచ్చారు. ఇప్పుడు మోదీ ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత, ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నట్లు కనిపిస్తుంది. రెండు లక్షల కోట్ల విలువ చేసే విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ కు కట్టపెట్టేలా కుట్రలు జరుగుతున్నాయి. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు జగన్ ఎందుకు మాట్లాడటం లేదు?" అని ప్రశ్నించారు.

# ఇక్కడికి వచ్చిన ప్రతిసారి నాకు ఆనందంగా ఉంటుంది

- మొదటి పేజీ తరువాయి

ఆనందంగా ఉంటుంది. ఒకప్పుడు ఇదే ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయం ఉండేది. ఎంతో మంది రాజకీయ నాయకులకు ఇక్కడ శిక్షణ ఇచ్చాం. ఇప్పుడు అదే స్థలంలో వివిధ కారణాల వల్ల అనాథలుగా మారిన పిల్లలకు విద్యను అందిస్తుండటం సంతృప్తినిస్తోంది. సమాజంలో ఎవరూ అనాథలు కాకూడదనే ఉద్దేశంతో, వారికి పెద్ద దిక్కుగా నిలవాలనే లక్ష్యంతో అప్పుడు నాటిన చిన్న మొక్క ఇప్పుడు మహావృక్షంగా ఎదిగింది" అని ఆయన పేర్కొన్నారు.ఎన్టీఆర్ విద్యా సంస్థలను ఉన్నత ప్రమాణాలతో, సమర్థవంతంగా నిర్వహిస్తున్న ఘనత పూర్తిగా నారా భువనేశ్వరికే చెందుతుందని చంద్రబాబు ప్రశంసించారు. ఆమె పర్యవేక్షణ వల్లే సంస్థలు ఇంతగా అభివృద్ధి చెందాయని కొనియాడారు. ఈ సంస్థల నుంచి చదువుకున్న నలుగురు విద్యార్థులు గ్రూప్-1 పోస్టులకు ఎంపికయ్యారని, 29 మంది ప్రతిష్టాత్మక ఐఐటీ, ఎన్ఐటీల్లో సీట్లు సాధించారని తెలపడం గర్వంగా ఉందన్నారు. ప్రస్తుతం వివిధ కేంద్రాల్లో 1,641 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, చిన్న పాఠశాలగా మొదలైన ప్రస్థానం నేడు ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాల స్థాయికి విస్తరించిందని వివరించారు.గతంలో తన చొరవ వల్లే హైదరాబాద్ ఉన్నత విద్యకు, ఐటీ రంగానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని చంద్రబాబు అన్నారు. హెరిటేజ్ సంస్థను స్థాపించినప్పుడు దాని బాధ్యతలు చేపట్టేందుకు భువనేశ్వరి మొదట అంగీకరించలేదని, కానీ ఆ తర్వాత ఎంతో సమర్థవంతంగా నిర్వహించారని గుర్తుచేశారు.

"గతంలో హైటెక్ సిటీ నిర్మించి ఐటీ రంగాన్ని ప్రోత్సహించాం. అదే స్ఫూర్తితో ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను నెక్స్ట్ జెనరేషన్ టెక్నాలజీలకు చిరునామాగా మార్చబోతున్నాం. డేటా సెంటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ ఎనర్జీ, సెమీకండక్టర్ల తయారీ, డ్రోన్, స్పేస్ టెక్నాలజీలకు ఏపీని హబ్‌గా తీర్చిదిద్దుతాం" అని తన భవిష్యత్ ప్రణాళికను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండు సెకన్లలో 700 కి.మీ. వేగం...

- మొదటి పేజీ తరువాయి

800 కిలోమీటర్ల వేగాన్ని నమోదు చేసి చరిత్ర సృష్టించింది. ఈ విజయాలతో హై-స్పీడ్ రవాణా రంగంలో చైనా తన ఆధిపత్యాన్ని మరోసారి చాటుకుంది.చైనా నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ డిఫెన్స్ టెక్నాలజీ (చీఖఋ) పరిశోధకులు ఈ అద్భుత విజయాన్ని సాధించారు. సుమారు ఒక టన్ను బరువున్న సూపర్ కండక్టింగ్ ఎలక్ట్రిక్ మాగ్లెవ్ టెస్ట్ వాహనాన్ని 400 మీటర్ల పొడవైన ట్రాక్‌పై పరీక్షించారు. ఈ ప్రయోగంలో వాహనం కేవలం రెండు సెకన్లలోనే గంటకు 700 కిలోమీటర్ల వేగాన్ని అందుకొని, అంతే సురక్షితంగా ఆగింది. అతివేగవంతమైన ఎలక్ట్రోమాగ్నెటిక్ ప్రొపల్షన్, సస్పెన్షన్ గైడెన్స్, హై-ఫీల్డ్ సూపర్ కండక్టింగ్ మాగ్నెట్స్ వంటి కీలక సాంకేతిక సవాళ్లను అధిగమించినట్లు చైనా అధికారిక మీడియా సంస్థ సీసీటీవీ తన కథనంలో పేర్కొంది.ఇదిలా ఉండగా, వుహాన్‌లోని ఈస్ట్ లేక్ లేబొరేటరీ కూడా మరో ప్రపంచ రికార్డును ప్రకటించింది. గత నవంబర్ 24న నిర్వహించిన ఈ పరీక్ష వివరాలను తాజాగా వెల్లడించింది. ఈ ప్రయోగంలో 1,110 కిలోల బరువున్న హై-స్పీడ్ రైల్ మోడల్‌ను 5.3 సెకన్లలో గంటకు 800 కిలోమీటర్ల వేగానికి చేర్చినట్లు తెలిపింది. భవిష్యత్ హై-స్పీడ్ రవాణా వ్యవస్థలకు భద్రతా ప్రమాణాలను నిర్ధారించడంలో ఈ ప్రయోగం పునాదిగా నిలుస్తుందని ల్యాబ్ ఒక ప్రకటనలో తెలిపింది.

### జపాన్ రికార్డు బద్దలు

చైనా ఈ కొత్త రికార్డులతో.... 2015లో జపాన్ నెలకొల్పిన రికార్డును అధిగమించినట్లయింది. అప్పట్లో జపాన్‌కు చెందిన ఎల్0 సిరీస్ మాగ్లెవ్ రైలు సిబ్బందితో కలిసి గంటకు 603 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించి ప్రపంచ రికార్డు సృష్టించింది. తాజా ప్రయోగాలు సిబ్బంది లేకుండా జరిపినప్పటికీ, వేగం విషయంలో జపాన్‌ను చైనా అధిగమించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే చైనా ఏరోస్పేస్ సైన్స్ అండ్ ఇండస్ట్రీ కార్పొరేషన్ (జూూ×జ) తమ 'టి-ఫ్లైట్' ట్రైన్‌ను వాక్యూమ్ ట్యూబ్‌లో గంటకు 623 కిలోమీటర్ల వేగంతో పరీక్షించడం గమనార్హం.

### భవిష్యత్ లక్ష్యాలు

ఈ ప్రయోగాలు కేవలం రైళ్ల వేగానికి మాత్రమే పరిమితం కాదని నిపుణులు భావిస్తున్నారు. వాక్యూమ్-పైప్‌లైన్ రవాణా (హైపర్‌లూప్) వ్యవస్థల అభివృద్ధికి, అలాగే ఏరోస్పేస్ రంగంలో ఉపగ్రహాలను ప్రయోగించడానికి ఈ టెక్నాలజీని ఉపయోగించే అవకాశాలను చైనా అన్వేషిస్తోంది. జూూ×జ చేపట్టిన టి-ఫ్లైట్ ప్రాజెక్టులో భాగంగా ప్రస్తుతం ఉన్న 2 కిలోమీటర్ల ట్రాక్‌ను 60 కిలోమీటర్లకు పెంచి, గంటకు 1,000 కిలోమీటర్ల వేగాన్ని అందుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

అయితే, ఈ రికార్డులకు సంబంధించిన ప్రకటనలు చైనా ప్రభుత్వ అనుబంధ మీడియా సంస్థల ద్వారా వెలువడ్డాయని, స్వతంత్ర సంస్థల నుంచి ఇంకా ధృవీకరణ రావాల్సి ఉందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.

# రాజధాని రైతు హఠాన్మరణం... రైతు కుటుంబ సభ్యులకు సీఎం చంద్రబాబు ఫోన్

రాజధాని ప్రాంతంలో జరిగిన ఓ విషాద ఘటనలో మరణించిన రైతు దొండపాటి రామారావు కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్‌లో పరామర్శించారు. వారికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.వివరాల్లోకి వెళితే, తుళ్లూరు మండలం మందడంలో ఎన్-8 రహదారి అంశంపై శుక్రవారం మంత్రి పొంగూరు నారాయణ, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ రైతులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పాల్గొన్న దొండపాటి రామారావు అకస్మాత్తుగా గుండెపోటుతో కుప్పకూలిపోయారు. వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయారు.ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, శనివారం రామారావు కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అండగా నిలుస్తుందని వారికి భరోసా ఇచ్చారు. రామారావు కుటుంబానికి తక్షణ సహాయం అందించాలని, వారికి అండగా ఉండాలని మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌ను ఆయన ఆదేశించారు. రైతు సమావేశంలో ఈ దురదృష్టకర ఘటన జరగడం పట్ల పలువురు విచారం వ్యక్తం చేశారు.

# జగన్ ఫ్లెక్సీకి మళ్లీ జంతుబలి..

- మొదటి పేజీ తరువాయి

తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడం మరింత వివాదాస్పదమైంది. ఈ వీడియోలు వైరల్ కావడంతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి.

విషయం తీవ్రతరమవడంతో ఈ ఉదయం తూర్పుగోదావరి పోలీసులు చోడవరం గ్రామానికి చేరుకున్నారు. ఘటనకు సంబంధించి ఏడుగురు వైసీపీ నేతలను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. వీడియోలు చిత్రీకరించిన వారు ఎవరు? వెనుక ఎలాంటి ఉద్దేశాలు ఉన్నాయి? అన్న కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. యువత ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని, రాజకీయాల పేరుతో తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. మరోవైపు, వీరిపై జంతు హింస చట్టం కింద కేసులు నమోదు చేసే అవకాశం ఉంది. ఇటీవల జగన్ పుట్టినరోజు సందర్భంగా కూడా పలు చోట్ల జగన్ ఫ్లెక్సీల ముందు వైసీపీ శ్రేణులు జంతు బలులు ఇచ్చిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి అనేక చోట్ల వైసీపీ కార్యకర్తలపై కేసులు నమోదయ్యాయి.

# ఆ పథకం రద్దు చేసి పేదల కడుపు కొట్టారు

- మొదటి పేజీ తరువాయి

దీనిపై దేశవ్యాప్త ప్రజా ఉద్యమానికి కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశానికి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ సీనియర్ నేత శశిథరూర్ సహా పలువురు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్యం సంక్షోభంలో ఉందని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఏ)ను రద్దు చేసి పేదల కడుపు కొట్టారని ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి పేదల కంటే కార్పొరేట్ సంస్థలకే ప్రాధాన్యత ఇస్తుందని విమర్శించారు. ఎంజీఎన్ఆర్ఈజీఏను ఆయన వ్యవసాయ చట్టాలతో పోల్చారు. నాడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకున్నట్లుగా, ఉపాధి హామీ చట్టం రద్దుకు వ్యతిరేకంగా కూడా ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, పౌరుల హక్కులకు తీవ్రమైన ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ కుటుంబాలకు ఉపాధి భద్రత కల్పించడానికి నాటి యూపీఏ ప్రభుత్వం ముందుచూపుతో గ్రామీణ ఉపాధి పథకాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో తాటికిళ్ళు దగ్ధం



కాట్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 27:కాట్రేనికోన పంచాయతీ పరిధిలోని,సత్తెమ్మ చెట్టు-మొండిపోరా గ్రామంలో శనివారం విద్యుత్ సార్ట్ సర్క్యూట్తో తాటాకిళ్లు దగ్ధమైపోయిందని బాదితులు వాపోయారు.శనివారం సాయింత్రం వేళలో అకస్మాత్తుగా మంటలు చెరగడంతో ఒక్కసారిగా ఇల్లు కాలిపోయిందని,ఇంట్లో,టివి, ఫ్రిడ్జ్, బైక్, 50,000 నగదు, బంగారం సూత్రాలు,పిల్లలు చదువుకునే పుస్తకాలు, రెండు సైకిళ్ళు,మంచం,బీరువా పూర్తిగా కాలిపోయాయని,భాధితుడు జగడం నానిబాబు,భార్య సువర్ణ కుమారి,కుమార్డు వెంకటసాయి క్రిష్ణ,కుమార్తె స్వాతి బోరును ఏడుస్తూ మీడియాకు తెలియజేశారు.ఇల్లు మంటల్లో దగ్ధమవుతున్న సమయంలో చుట్టుపక్కల వాళ్ళు అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేయడంతో వారు వెంటనే వచ్చి మంటలుఅర్పినప్పటికీ,అప్పటికె ఇల్లుపూర్తిగా కాలిపోయిందని స్థానికులు తెలిపారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# ఆర్ఓబీ, ఆర్‌యూబీ భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి




**జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశాలు**

**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 27:**జిల్లాలో రైల్వే ఓవర్ బ్రిడ్జులు (ఆర్ఓబీ), రోడ్డు అండర్ బ్రిడ్జులు (ఆర్‌యూబీ) నిర్మాణాలకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. శనివారం కాకినాడ కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్‌తో కలిసి ఆర్ఓబీ, ఆర్‌యూబీల భూసేకరణ అంశంపై రెవెన్యూ, రోడ్లు భవనాలు, రైల్వే శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎం గతిశక్తి పథకం కింద రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా కాకినాడ జిల్లా పరిధిలో వివిధ ప్రాంతాల్లో రైల్వే లైన్లకు అవసరమైన ఆర్ఓబీ, ఆర్‌యూబీ నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నిర్మాణాలకు ప్రాథమిక దశలోనే భూసేకరణ ప్రక్రియ అత్యంత కీలకమని పేర్కొన్నారు.భూసేకరణకు సంబంధించి రెవెన్యూ,సర్వే,రోడ్లు భవనాల శాఖల అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.భూసేకరణకు సంబంధించిన ప్రతి దశలో పనుల పురోగతిపై స్టేజ్ అప్డేషన్ నిరంతరం ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు.ఈ సమావే శంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట రావు, కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లి బాబు, రోడ్లు భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ జీ.కాంతు,ఈఈ నర్సయ్య, రైల్వే కన్సల్టెంట్ ప్రతినిధి ఉదయ భాస్కర్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకల్లో నిర్లక్ష్యం వద్దు



- నిబంధనలు పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి
- సీతానగరం ఎస్సై డి. రామ్ కూమార్

**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్ 27:**నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలంతా శాంతియుతంగా, సురక్షితంగా జరుపుకోవాలని సీతానగరం ఎస్సై డి. రామ్ కూమార్ సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, అలాంటి నిర్లక్ష్యానికి అవకాశం ఇవ్వకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. న్యూ ఇయర్ సందర్భంగా సీతానగరం పోలీస్ స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాల్లో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహనాలు, కార్లు, భారీ వాహనాల పై బ్రీత్ అనలైజర్‌తో తనిఖీలు చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాత్రి వేళల్లో రోడ్డుమీద వేడుకలకు అనుమతులు లేవని రాత్రి 10 గంటల తరువాత వాహనాలు మీద అత్యవసరం అయితేనే బయటకు రావాలని డిసెంబర్ 31వ తేదీ రాత్రివేళ గ్రామాల్లో గస్తీ మమ్మరంగా ఉంటుందని పేర్కొన్నారు. డీజే లు మందు గుండు సామాగ్రి పేల్చేందుకు ఎటువంటి అనుమతులు లేవని తెలిపారు. ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు తీసివేసి అధిక శబ్దాలతో హోరెత్తించడం, అతి వేగంతో రోడ్లపై తిరగటం వాహనములు నడుపుతూ విన్యాసాలు ప్రదర్శించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తారని తెలిపారు పోలీసులు సూచనలను పాటించి నూతన సంవత్సర వేడుకలు ఆహ్లాదకర వాతావరణంలో జాగ్రత్తగా జరుపుకోవాలని వారుకోరారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ డ్రైవర్లు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. రోడ్లపై గుంపులుగా నిలబడి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని, అసభ్య ప్రవర్తన, శబ్ద కాలుష్యానికి దూరంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 112కు సమాచారం ఇవ్వాలని, ప్రజల సహకారంతోనే సురక్షిత న్యూ ఇయర్ సాధ్యమని ఎస్సై డి. రామ్ కూమార్ తెలిపారు.



# అజ్మీర్ ఖాజా గరిబ్ నవాజ్ ఉర్సు .

## మండపేట జామియా మస్జిద్ లో ప్రత్యేక ప్రార్థనలు.

**మండపేట. పెన్ పవర్. డిసెంబర్ 27 :**రాజస్తాన్ లోని సూఫీ మత ప్రబోదకులు హజరత్ సయ్యద్ ఖాజా మొయినుద్దీన్ హాసన్ సంజరి ( అజ్మీర్ ఖాజా గరీబ్ నవాజ్) వారి 814 వ ఊరుసు వేడుకలు సందర్భంగా మండపేట జామియా మస్జిద్ లో శనివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భారత దేశంలో అత్యంత పేరు ప్రతిష్టలు ఉన్న ఈ ఖాజా మొయినుద్దీన్ ను లక్షలాది మంది ముస్లిం లు అమితంగా అభిమానిస్తారు. ఈ నేపద్యంలో రాజస్తాన్ లోని అజ్మీర్ షరీఫ్ కు తరలి వెళతారు. ఈ ఉర్సు ను పురస్కరించుకొని మండపేట కలువపువ్వు సెంటర్ లో ఉన్న హనఫి అహలే సున్నత్ వల్ జామియా మస్జిద్ లో ప్రత్యేక పాతిహా నిర్వహించారు. మద్యాన్నాం జోహార్ నమాజ్ అనంతరం మస్జిద్ ఇమామ్ ముహమ్మద్ గులాం మూర్షిద్ రజ్వి నేతృత్వంలో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మానవాళి కి శాంతి సందేశం అందజేశారని పేర్కొన్నారు. హిందూ ముస్లిం లు అత్యధిక సంఖ్యలో అజ్మీర్ వెళ్ళి గరీబ్ నవాజ్ ను సందర్శిస్తారని పేర్కొన్నారు. ఫాతిహా అనంతరం ప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమం లో ముస్లిం లు పాల్గొన్నారు.

# వాట్సప్ గవర్నెన్స్ ‘మన మిత్రా’ యాప్ సమర్థవంతంగా పౌర సేవలు



కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 27** :రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సోమవారం తూర్పు గోదావరి జిల్లాలో జిల్లా కలెక్టరేట్ నుంచి గ్రామ, వార్డు సచివాలయాల వరకు “ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం” కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించ నున్నట్లు తూర్పు గోదావరి కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, వాటికి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అర్జీదారులు తమ వినతులను వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. నమోదు చేసిన అర్జీల పురోగతి స్థితిగతులను తెలుసుకునేందుకు 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా సమాచారం పొందవచ్చని వివరించారు.ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా వికలాంగులు, వృద్ధులు ప్రత్యేక అవసరాలు ఉన్న పౌరులకు అనుకూల వసతులు కల్పించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ప్రజలకు ప్రభుత్వ సేవలు, పౌర సేవలు మరింత సులభంగా, వేగంగా అందించేందుకు 9552300009 వాట్సప్ గవర్నెన్స్ ‘మన మిత్రా’ యాప్ ద్వారా 36 ప్రభుత్వ శాఖలకు చెందిన 700 లకు పైగా పౌర సేవలు సమర్థవంతంగా అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ప్రజలు ఈ సేవల ద్వారా సమాచారాన్ని పొందడంతో పాటు వివిధ సేవలను సులభంగా వినియోగించు కోవచ్చని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే వేగుళ్ళ కు కృతజ్ఞతలు తెలిపిన మాజీ జెడ్పీటీసీ పిల్లి మీనా.



**మండపేట. పెన్ పవర్. డిసెంబర్ 27:**తెలుగుదేశంపార్టీ అమలాపురం పార్లమెంట్ ప్రధాన కమిటీ కార్యదర్శి గా నియమితులైన మాజీ జెడ్పీటీసీ పిల్లి మీనా శనివారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో పార్లమెంట్ కమిటీ లో కార్యదర్శిగా నియమించినందుకు ఎమ్మెల్యే వేగుళ్ళ కు పుష్పగుచ్చం అందజేసి, దుశ్శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండపేట మండల మాజీ అధ్యక్షులు యరగతపు బాబ్జి, ద్వారపూడి గ్రామశాఖ టిడిపి అధ్యక్షులు సత్తి సత్యనారాయణ, జెడ్.మేడపాడు సొసైటి చైర్మన్ సలాది బాలసుబ్రహ్మణ్యం, చింతా దొరబాబు, వర్రె వీరబాబు, కొవ్వల రాజు, దాట్ల కృష్ణంరాజు, సత్తింశెట్టి అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

# పల్లేపాలనకు సిబ్బంది కరవాయే

**-8పంచాయితీలు ఇన్చార్జుల పాలనలోనే**

**ఏలూరు డిసెంబర్ 27 పెన్‌పవర్ :** దెందులూరు నియోజక వర్గంలోని పంచాయితీల్లో పంచాయితీ కార్యదర్శుళ కొరత గ్రామాభివృద్దిని పట్టిపీడిస్తోంది.ఏపంచాయితీని చూసుకున్నా సిబ్బందిలేక,ప్రజాప్రతినిధులు అభివృద్ది పనులు చేపట్టలేక ఎక్కడవేసిన గింగళి అక్కడే అన్నచందాన మారింది గ్రామాల్లో అభివృద్ది పరిస్దితి.నియోజకవర్గంలో గతంలో కంటే ప్రస్తుతం పంచాయితీల పునర్విభజన తరువాత మరి కొన్ని పంచాయితీలు కొత్తగా ఆవిర్భవించాయి. దీంతో పంచాయితీల సంఖ్య పెరిగి కార్యదర్శుల సంఖ్య గననీయంగా తగ్గింది.దెందులూరు మండలం కేంద్రంలోని దెందులూరు గ్రేడ్-1 పంచాయితీకి గత ఆరు సంవత్సరాలుగా రెగ్యులర్ కార్యదర్శిని నియామకం జరుపకుండా ఇన్చార్జిలతోనే నెట్టుకొస్తున్నారు.గత పంచాయితీ ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే అప్పటివరకు గ్రేడ్-1పంచాయితీ కార్యదర్శిగా పనిచేసిన రమేష్ సస్పెండ్ అయ్యారు.అప్పటినుండి దెందులూరు పంచాయితీకి ఇన్చార్జుల పాలనే కొనసాగిస్తున్నారు.దెందులూరు మండల పరిధిలో 17గ్రామ పంచాయితీలు
ఉన్నాయి.వీటిలో8పంచాయితీలుచల్లచింతలపూడిదెందులూర
ం,సోమవరప్పాడు,దోసపాడు,గాలాయిగూడెం,
కొవ్వలి,రామారావు
గూడెం,శ్రీరామవరం,పోతునూరు,కొత్తగూడెం,పంచాయితీలు ఇన్చార్జులే పాలన నిర్వహిస్తున్నారు.అదనపుభారం : గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శుల కొరత తీవ్రంగా మారడంతో ఉన్న కార్యదర్శులతో పల్లేప్రగతిని ముందుకు తీసుకువెళ్లేందుకు మండల అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.దీంతో ఒక్కో పంచాయితీ కార్యదర్శికి 2 నుండి 4 పంచాయితీల బాద్యతలు అప్పగించి ప్రయత్నం చేస్తున్నారు.దీనితో కార్యదర్శులకు అదనపు భారం పడుతోంది.నియోజకవర్గంలో పంచాయితీ కార్యదర్శులుగా పని చేసేందుకు సిబ్బంది చొరవ చూపకపోగా ఇక్కడి నుండి పక్క మండలాలకు పారిపోయే స్దితి నెలకొంది.బదిలీలు..సరే భర్తీ ఏదీ :పంచాయితీ కార్యదర్శులకు ప్రభుత్వం ఇటీవల సాదారణ బదిలీలు కల్పించడంతో నియోజక వర్గం నుంచి




పక్క నియెజక వర్గాలకు పెద్ద సంఖ్యలో బడిలీలపై వెళ్లారు.కానీ ఖాళీ అయిన పంచాయితీలకు కొత్త కార్యదర్శులను ఎంపిక చేయడంలో మాత్రం జిల్లా అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. దీంతో పంచాతీలలో అభివృద్ది కుంటు పడడమే కాకుండా తమ సమస్యలను ఎవరికి చెప్పుకొవాలో అర్దం కాక సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.బదిలీ చేసిన అధికారులు వారి స్దానంలో మరోకరిని ఎందుకు నియమించడంలేదో అర్దం కావడం లేదని భాదిత ప్రజలు జిల్లా అధికారుల తీరును ఎండగడుతున్నారు.పరిష్కారం కాని సమస్యలు :పంచాయితీ కార్యదర్శుల కొరత అధికంగా మారడంతో గ్రామాల్లో పారిశు ధ్యం పడకేసింది.కొన్ని చోట్ల తాగునీటి తాగునీటి సమస్యలున్నా ఎవరికి చెప్పుకోవాలో తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పారిశుధ్యం క్షీణించడంతో సామాన్యులు రోగాల బారిన పడుతున్నారు.ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు సామాన్యులు వేల రూపాయలను వెచ్చించి కార్పోరేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది.ఈ విషయమై మండల పరిషత్ అభివృద్ధి అధికారిని చెరవాణిలో సంప్రదించడానికి ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

# ర్యాలి గ్రామంలో సనాతన శంఖారావం




**ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకల నేపథ్యంలో ఘనంగా హిందూ సమ్మేళనం**

**ఆత్రేయపురం,పెన్ పవర్ డిసెంబర్ 27:**హిందూ సమాజాన్ని ఐక్యంగా నిలబెట్టే సంకల్పంతో, సనాతన ధర్మ పరిరక్షణ లక్ష్యంగా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) స్థాపనకు వందేళ్లు పూర్తైన సందర్భంగా హిందూ సమ్మేళన నిర్వహణ సమితి, గ్రామ ప్రముఖులు, హిందూ బంధువుల సహకారంతో ఈ కార్యక్రమం భక్తి, దేశభక్తి, సంస్కృతి సమ్మేళనంగా సాగింది.ఈ సభకు ముఖ్య అతిథిగా వాసవి పెనుగొండ క్షేత్ర పీఠాధిపతులు పూజ్యశ్రీ ప్రజ్ఞానంద సరస్వతి (బాల స్వామీజీ) విచ్చేసి అనుగ్రహ భాషణం చేశారు. ముఖ్య వక్తగా ఆర్ఎస్ఎస్ జిల్లా శారీరక ప్రముఖులు దొంగ రామ్మోహన్రావు, మహిళా వక్తగా సింగలూరి కొండలత ప్రసంగించారు.సింగలూరి కొండలత మాట్లాడుతూ, “సనాతనానికి పునాది తల్లే. పిల్లలకు తొలి గురువు తల్లే కావడంతో సంస్కృతి, దేశభక్తి, సంప్రదాయాల పరిరక్షణ బాధ్యత మహిళలదే” అని పేర్కొన్నారు. చిన్ననాటి నుంచే విలువలు నూరిపోసినప్పుడే సమాజం బలపడుతుందని ఆమె అన్నారు.
దొంగ రామ్మోహన్రావు మాట్లాడుతూ, ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకల భాగంగా దేశవ్యాప్తంగా హిందూ సమ్మేళనాలు జరుగుతున్నాయని, సంఘబలం ద్వారానే సమాజబలం పెరుగుతుందని చెప్పారు. క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక సమరసతలే బలమైన భారతానికి పునాదులని తెలిపారు.ప్రజ్ఞానంద సరస్వతి స్వామీజీ తన అనుగ్రహ భాషణంలో, “కులాలు, ప్రాంతాలు, రాజకీయాలకు అతీతంగా మనమంతా హిందువులమే అన్న భావనతో జీవించినప్పుడే ధర్మ పరిరక్షణ సాధ్యం” అని పేర్కొన్నారు. దేవాలయాల సంరక్షణ, భగవద్గీత ఆచరణ ప్రతి హిందువు బాధ్యత అని హితవు పలికారు.కార్యక్రమానికి ముందు స్వామీజీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక దర్శనం చేసుకుని, ఆలయం నుంచి సభా వేదిక వరకు పాదయాత్రగా తరలివచ్చారు. మహిళలు హారతులు, పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు.పెన్మత్స ధనుంజయరాజు అధ్యక్షతన జరిగిన ఈ సభకు ర్యాలి, పరిసర గ్రామాల నుంచి సుమారు వెయ్యి మంది హిందూ బంధువులు, మహిళలు, చిన్నారులు హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం ప్రసాద వితరణతో హిందూ సమ్మేళనం శాంతియుతంగా ముగిసింది.

# ఏలూరులో వంగవీటి మోహన రంగాకు ఘన నివాళి



ఏలూరు డిసెంబర్ 27 పెన్ పవర్: పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరుపేదల పెన్నిధి స్వర్గీయ వంగవీటి మోహన రంగా 37 వ వర్ధంతి వేడుకలను ఏలూరులో ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్ సి.ఆర్.రెడ్డి కాలేజీ వద్ద రంగా విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు జనసేన ఇంచార్జి రెడ్డి అప్పల నాయుడు హాజరై రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఎన్ని తరాలైనా గాని రంగా ఆశయాలు ప్రజల్లో జీవించే ఉంటాయన్నారు. ఇప్పుడున్న ఈ కొత్త జనరేషన్ రంగా ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లాలని మొగల్రాజపురంలో పేద ప్రజల ఇళ్ల పట్టాల విషయమై వెళ్తున్న రంగాను పోలీసులు అరెస్టు చేయడంతో నిరాహార దీక్ష చేశారని ఆ నిరాహార దీక్షలోనే ఆగంతకుల చేతిలో రంగ హత్య చేయబడ్డారని అన్నారు. వంగవీటి రంగా స్ఫూర్తితో అనేకమంది రాజకీయాల్లో ఉన్నారని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ వంగవీటి రంగా పేదల కోసం చేసిన సేవలు ప్రజల హృదయాల్లో ఆయన సంపాదించుకున్న స్థానం చిరస్మరణీయమని అన్నారు. అన్ని కులాలను సమానంగా సమాంతరంగా చూసే మానవతావాది పేదల హక్కుల కోసం పోరాడుతూ ఆ పోరు బాటలో ప్రాణాలు అర్పించిన మహోన్నత మహా నాయకుడు అని కొనియాడారు.రంగా బాటలోనే మా అధినాయకుడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ నడుస్తున్నారని అన్నారు. ఆయన తీసుకున్న ప్రతి శాఖకు నూటికి నూరు శాతం న్యాయం చేస్తున్నారని, అంతా మంచి నాయకుడి అడుగు జాడల్లో తాను నడుస్తున్నందుకు అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.అనంతరం 200 మంది వృద్ధులకు చీరలు, బిస్కెట్లు ,ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు నాయకులు, కాపు బలిజ సంక్షేమ సేన నాయకులు రంగా అభిమానులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గూడెచెదరిన నిరుపేదకు ఓం ఫౌండేషన్ సహాయం.



రౌతులపూడి పెన్ పవర్ డిసెంబర్ 27. స్థానిక రౌతులపూడి గ్రామం సినిమా సెంటర్ సమీపాన నిరుపేద కుటుంబానికీ చెందిన జోళ్ళు కుట్టుకునే షాపు శుక్రవారం అగ్నికి ఆహుతై సర్వం బూడిదైనది. కట్టుబట్టలతో రోడ్డున పడిన మోర్త వాణీ కుటుంబం ఓం ఫౌండేషన్ ఇండియా వారిని సహాయం కోరడం జరిగినది, ఆ కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు, కూరగాయలు, దుప్పట్లు,చాపలు, ఇవ్వడం జరిగింది,గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో ఏ నిరుపేద కుటుంబానికి ఏ ఆపద వచ్చినా ఓం ఫౌండేషన్ వెంటనే స్పందించి వారిని ఆదుకుని, ధైర్యం చెప్పడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సామాజిక సేవకులు సుర్ల శ్రీనివాసు, కొరుప్రోలు రమేష్, పోలుపర్తి శ్రీను, అంకంరెడ్డి రాము, కొరుప్రోలు చంటి, పంచాద సూరిబాబు, రిక్షా సత్తిబాబు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో ఘనంగా జరుగుతున్న శ్రీవారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవం.



ఏలూరు డిసెంబర్ 27 పెన్ పవర్: స్థానిక ఆర్ ఆర్.పేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామివారి శ్రీవారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆయనకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం స్వామివారిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఆయన మాట్లాడుతూ భక్తులకు ఆరోగ్యాన్ని ప్రసాదించే శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరిపై మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. శ్రీ వారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీమతి పాలడుగు వెంకట రమాదేవి గారు, ధర్మకర్తలు ఈతకోట శ్రీనివాస్ రావు, నంగులూరి సత్యనారాయణ, బొత్స మధు, గోకా నెహ్రూ బాబు, కందుకూరి వెంకట సీతారామాంజనేయ శర్మ, సువ్వాడ పద్మావతి, చౌటుపల్లి తులసి, డొక్కు రమాదేవి, గుమ్మడి లక్ష్మీ గణేశ్వరీ, రంభా అనసూయ, ఎక్స్ అఫిషియో సభ్యులు శ్రీమాన్ కిళాంబి మారుతి శ్రీనివాస్ రామానుజాచార్యులు జనసేన నాయకులు వినోద్, మరియు భారీ సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటనగరంలో నిరుపేదలకు చీరలు పంపిణీ చేసిన మురళీకృష్ణంరాజు.



కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 27:ప్రత్తిపాడు మండలం వెంకటనగరం గ్రామంలో క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ సిపి నాయకులు, నరసాపురం పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు 50 మంది నిరుపేదలకు చీరలు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ గ్రామ అధ్యక్షుడు ఏనుగు మార్నిబాబు,వైస్సార్సీపీ నాయకులు వెలుగుల రాజుబాబు,ముప్పిడి నూకరాజు,బైపా దొంగబ్బాయి,ముప్పిడి సత్యనారాయణ, మరిపిరెడ్డి శ్రీను,కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు,యాళ్ల ఏసు,పలువురు వైసిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అండ్రంగిలో ఉజ్వల యోజన కింద ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

కాజులూరు, పెన్ పవర్, డిసెంబర్ 27:భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన కార్యక్రమంలో భాగంగా కాజులూరు మండలం అండ్రంగి గ్రామంలో మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు మాట్లాడుతూ,స్థానిక శాసన సభ్యులు,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.గత రెండు వారాల క్రితం రామచంద్రపురం నియోజకవర్గం సత్యవాడ గ్రామంలో వాసంశెట్టి సత్యం గారి చేతుల మీదుగా ఈ ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైందని గుర్తు చేశారు.జిల్లా మహిళా నాయకు రాలు తలాటం అమ్మాజీ కాజులూ రు మండల అధ్యక్షులు పుణ్యమంతుల



శివాజీ కృషితో అండ్రంగి గ్రామంలోని అర్హులైన మహిళలకు గ్యాస్ కనెక్షన్లు అందజేయడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డు కలిగి గ్యాస్ కనెక్షన్ లేని ప్రతి ఒక్కరూ ఈ ఉజ్వల యోజన అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నగర వాసి డాక్టర్ శ్రీనివాస్ కు న్యూరాలజీలో బంగారు పతకం

**మానవతా సంస్థ అధ్యక్షుడు బూరగడ్డ మురళి అభినందనలు**

రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 27:నగర పరిసర ప్రాంతాల్లో సామాజిక సేవలు అందిస్తూన్న మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యుడు గేదెల వెంకటేశ్వరావు కుమారుడు డాక్టర్ జి. శ్రీనివాసు ఎం సి హెచ్ న్యూరాలజీ విభాగంలో ప్రథమ ర్యాంకు తోపాటు, బంగారు పతకం సాధించారు. ప్రస్తుతం డాక్టర్ శ్రీనివాస్ కేరళలోని కొచ్చి లోని
ఏ ఐ ఐ ఎం ఎస్ (ఎయిమ్స్ ) లో న్యూరో సర్జన్ గా సేవలు అందిస్తున్నారు. డాక్టర్ శ్రీనివాసు ఆధునిక వైద్య రంగంలో ముఖ్యంగా మెదడు, వెన్నెముక , పుర్రె (స్కల్) శస్త్ర చికిత్స విభాగంలో వైద్య నిపుణుడిగా రాణిస్తున్నారు. డాక్టర్ శ్రీనివాసు న్యూరో సర్జరీ విభాగం నుంచి బంగారు పతకం సాధించటం చాలా ఆనందదాయకమని మానవతా సంస్థ అధ్యక్షుడు బూరగడ్డ మురళి అన్నారు. శ్రీనివాసు తండ్రి వెంకటేశ్వర్రావు సహృదయులు, దాన ధర్మలలో మేటని, ఎంతో మంది పేదలకు సేవలు అందిస్తూ మానవతా మూర్తి గా నిలుస్తున్నారు. ఆయన కుమారుడు డాక్టర్ శ్రీనివాసు కూడా తండ్రి బాటలో నడుస్తూ మానవతా మూర్తి లా ఎదగాలని, సమాజం కోసం తన వంతు సేవ చేయాలనీ, మరిన్ని విజయాలు సాధించాలని మానవతా సంస్థ తరుపున మురళి శుభాకాంక్షలు తెలిపారు.



## నగరంలో ప్రజా రంజక పాలన కాదు

- ప్రజా హింస పాలన సాగుతోంది
- మీడియా సమావేశం లో జిల్లా వై యస్ ఆర్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి మార్తి లక్ష్మీ విమర్శ



రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 27

నగరంలో విచ్చలవిడిగా లిక్కర్ , ఇసుక , జూదం మాఫియాలు, దందాలు, సెటిల్మెంట్లు, మానభంగాలు, హత్యలు, కిడ్నాప్ లు ప్రజాహింస పాలన సాగుతుందని జిల్లా వై యస్ ఆర్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి మార్తి లక్ష్మీ
ధ్వజమెత్తారు. ప్రజల శ్రేయస్సు చూడాలని, మహిళల మాన ప్రాణాలను కాపాడాలని, గంజాయి, బ్లేడ్ బ్యాచులను నిర్మూలన చేయలని , నేరాలు తగ్గించినప్పుడే ప్రజారంజక పాలన అవుతుందన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆమె శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మైనర్ బాలిక మానభంగం, ప్రభుత్వ ఆసుపత్రి లో బాలింత ప్రాణాలు కోల్పోయి పసి బిడ్డ అనాథ అయ్యిందని, కనీసం మానవతా దృక్పథంతో టీడీపీ పార్టీ కనీసం పలకరించిన దాఖలాలు లేవని విమర్శించారు. నగరంలో నేటి అభివృద్ధి పనులను తమ పార్టీ భరత్ చేశారని, తమరు ప్రారంభోత్సవాలు చేశారని ఎద్దేవా చేసారు. మోరంపూడి ఫ్లై ఓవర్ నిర్మాణ ఘనత ఎప్పటికీ తమదేనని, శిలాఫలకాలు ధ్వంసం మీ సంస్కృతి ని , ప్రజల శ్రేయస్సు, నగర అభివృద్ధి తమ సంస్కృతిని అన్నారు. తమరు భరత్ ను విమర్శిస్తే ఒప్పని, అదే తాము ఆదిరెడ్డి వాసు ని విమర్శిస్తే తప్పని ఎలా అంటారని ప్రశ్నించారు. నగర మేయర్ గా, శాసనమండలి సభ్యుని గా, శాసన సభ్యురాలిగా, శాసన సభ్యుడు గా నగరంలో చేసిన అభివృద్ధి ని ఆదిరెడ్డి కుటుంబం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే అధికారిక ఫేస్ బుక్ అకౌంట్ లో ఒక మహిళ స్వంత వ్యక్తిగత విషయాలను పోస్టులు పెట్టడం బట్టి తెలుగుదేశం నాయకులకు మహిళల పట్ల ఎంత గౌరవం ఉందో అర్థమవుతుందని విమర్శించారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని ప్రజలకు మంచి పాలనను అందిస్తే స్వాగతిస్తామని, లేదంటే ప్రజల ముందుకు తీసుకెళ్తానే వుంటామని ప్రతిపక్ష పార్టీ గా తమ ప్రాథమిక బాధ్యత అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి వట్టికుటి కృష్ణ వేణి, వాలంటీర్ విభాగం అధ్యక్షురాలు అనంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29న జిల్లా ఖజానా కార్యాలయం లో పెన్షనర్ల కు అవగాహన



- వచ్చే జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28 వరకు గడువు
- డిటివో ఎన్ సత్యనారాయణ

రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 27:ఆంధ్రప్రదేశ్ ఖజానా శాఖ, సంచాలకులు ఉత్తర్వుల మేరకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు 2026 జనవరి 1 వ తేదీ నుంచి ఫిబ్రవరి 28 వ తేదీ లోగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు (పెన్షన దారులు, కుటుంబ పెన్షన్ దారులు) తప్పనిసరిగా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలనీ
తూర్పు గోదావరి జిల్లా ఖజానా అధికారి ఎన్. సత్యనారాయణ శనివారం విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు నిర్ణీత గడువులో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించని పెన్షనర్లకు పెన్షన్ చెల్లింపుల్లో అంతరాయం కలిగే అవకాశం ఉందని తెలిపారు. లైఫ్ సర్టిఫికెట్ సమర్పణకు పలు సౌకర్యవంతమైన మార్గాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పెన్షనర్లు జీవన్ ప్రామాణ్ అప్లికేషన్, జీవన్ ప్రామాణ్ ఫేస్ అప్లికేషన్ లను మొబైల్ ఫోన్ లో డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. లేదా సమీపంలోని మీ సేవా కేంద్రం లేదా సంబంధిత ఉప ఖజానా కార్యాలయంలో ప్రత్యక్షంగా వచ్చి లైఫ్ సర్టిఫికెట్ సమర్పించవచ్చునన్నారు.

బయోమెట్రిక్ (చేతి వేలిముద్రలు) సరిగా నమోదు కాకపోవడం, ఆరోగ్య సమస్యలు, మంచానికి పరిమితమైన పరిస్థితుల్లో ఉన్న పెన్షనర్లు తమ పరిస్థితిని సంబంధిత ఉప ఖజానా కార్యాలయానికి ముందుగా తెలియజేస్తే, ఖజానా సిబ్బంది స్వయంగా పెన్షనర్ వద్దకు వెళ్లి లైఫ్ సర్టిఫికెట్‌ను ధృవీకరిస్తారని జిల్లా ఖజానా అధికారి సత్యనారాయణ తెలిపారు. ఓ టి పి మొబైల్ ఫోన్ కు పంపడం జరుగుతుందని, మనుగడలో ఉండేలా చూసుకోవలసి ఉంటుందని తెలియ చేశారు. నిర్ణీత సమయంలో లైఫ్ సర్టిఫికేట్ సమర్పించేందుకు ఉన్న అవకాశాన్ని ప్రతి ప్రభుత్వ పెన్షనర్ సద్వినియోగం చేసుకొని,పెన్షన్ చెల్లింపుల్లో ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని ఆయన కోరారు.

నవంబర్, డిసెంబర్ నెలలో ఇప్పటికే కొంతమంది పెన్షన్ దారులు లైఫ్ సర్టిఫికేట్ లు సమర్పించిన వారు కూడా జనవరి 1 వ తేదీ నుండి ఫిబ్రవరి 28 లోగా పై న పేర్కొన్న విధంగా మరొక సారి లైఫ్ సర్టిఫికేట్ ఆన్లైన్ ద్వారా గానీ ప్రత్యక్షంగా హాజరై సమర్పించాల్సి ఉందని స్పష్టం చేశారు.డిసెంబర్ 29 మధ్యాహ్నం 3 గంటలకి జిల్లా ఖజానా కార్యాలయం ఆవరణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పెన్షన్ లు పొందుతున్న వారితో అవగాహన కల్పించడం కోసం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందనీ డిటివో సత్యనారాయణ తెలియ చేశారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో సముద్ర జీవ వైవిధ్యంపై అవగాహన సదస్సు



కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 27:ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల మత్స్య మరియు ఆక్వాకల్చర్ విభాగం ఆధ్వర్యంలో "సముద్ర జీవ వైవిధ్యం మరియు సముద్ర జల నాణ్యత – సముద్ర జీవులపై ప్రభావం" అనే అంశంపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ విషయాన్ని ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం సముద్ర రసాయన శాస్త్ర విభాగానికి చెందిన ప్రఖ్యాత ప్రొఫెసర్ డా. నిట్టాల ఎస్. శర్మ ముఖ్య ఉపన్యాసకుడిగా పాల్గొని సముద్ర జీవ వైవిధ్యం, సముద్ర జల నాణ్యత మార్పులు సముద్ర జీవులపై చూపే ప్రభావాలపై విస్తృతంగా వివరించారు.నీటి ఉష్ణోగ్రత,లవణీయత, ద్రవీభవించిన ఆక్సిజన్ వంటి అంశాలు సముద్ర జీవుల ఆరోగ్యం మరియు ఆక్వాకల్చర్ రంగంపై కీలక ప్రభావం చూపుతున్నాయని ఆయన తెలిపారు. విద్యార్థులు పరిశోధన దిశగా ముందుకు సాగాలని,క్షేత్రస్థాయి అధ్యయనాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని మత్స్య మరియు ఆక్వాకల్చర్ విభాగాధిపతి డా. కె. ఎన్. మూర్తి పర్యవేక్షించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఫిషరీస్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## అండ్రంగిలో ఉజ్వల యోజన కింద ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

కాజులూరు, పెన్ పవర్, డిసెంబర్ 27:భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన కార్యక్రమంలో భాగంగా కాజులూరు మండలం అండ్రంగి గ్రామంలో మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు మాట్లాడుతూ,స్థానిక శాసన సభ్యులు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. గత రెండు వారాల క్రితం రామచంద్రపురం నియోజకవర్గం సత్యవాడ గ్రామంలో వాసంశెట్టి సత్యం గారి చేతుల మీదుగా ఈ ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైందని గుర్తు చేశారు.జిల్లా మహిళా నాయకు రాలు తలాటం అమ్మాజీ కాజులూ రు మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ కృషితో అండ్రంగి గ్రామంలోని అర్హులైన మహిళలకు గ్యాస్ కనెక్షన్లుఅందజేయడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డు కలిగి గ్యాస్ కనెక్షన్ లేని ప్రతి ఒక్కరూ ఈ ఉజ్వల యోజన అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళలు,పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆదిత్యలో విజ్ఞానదాయకంగా ముగిసిన"మోడర్న్ వెబ్ డెవలప్‌మెంట్" పై గెస్ట్ లెక్చర్

**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్,27**:గండేపల్లి మండలం సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం లో మూడవ సంవత్సరం చదువుతున్న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు డెటా సైన్సె విభాగం విద్యార్థులు, సీఎస్ఐ స్టూడెంట్ చాప్టర్ సహకారంతో "మోడర్న్ వెబ్ డెవలప్‌మెంట్ యూజింగ్ వర్డ్‌ప్రెస్ అండ్ ఏఐ" అనే అంశం పై గెస్ట్ లెక్చర్ విజయవంతంగా ముగిసింది.

ఈ గెస్ట్ లెక్చర్‌కు అబైడ్ క్రియేటివ్స్ సంస్థకు వ్యవస్థాపకుడు మరియు డైరెక్టర్ అయిన సట్టాల వంశీ భాస్కర్ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. పరిశ్రమ అనుభవం కలిగిన వంశీ భాస్కర్, తన ప్రెజెంటేషన్‌లో ఆధునిక వెబ్ డెవలప్‌మెంట్‌లో వర్డ్‌ప్రెస్ ప్రాముఖ్యత, ప్రస్తుత ఉద్యోగ మార్కెట్‌లో వర్డ్‌ప్రెస్‌కు ఉన్న డిమాండ్, వెబ్ డెవలప్‌మెంట్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర వంటి అనేక ముఖ్యమైన అంశాలను వివరించారు.

ఈ గెస్ట్ లెక్చర్‌లో తక్కువ సమయంలో సమర్థవంతంగా వెబ్‌సైట్లను అభివృద్ధి చేయడం, రియల్-వరల్డ్ వెబ్ టెక్నాలజీల వినియోగం, అలాగే ఈ నైపుణ్యాలను నేర్చుకున్న తర్వాత అందుబాటులో ఉండే కెరీర్ అవకాశాలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు వెబ్ టెక్నాలజీలలో ఉన్న సవాళ్లు, అవకాశాలను అర్థం చేసుకోవడంలో ఎంతో ఉపయోగకరంగా



నిలిచింది.

ఈ కార్యక్రమానికి ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్లు డాక్టర్ ఐ వీరాంజనేయులు, ఎన్ దుర్గ ప్రసన్న వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎంబి శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ (అకాడెమిక్స్) డాక్టర్ ఎస్ రమాశ్రీ, ప్రో వైస్ ఛాన్సలర్ (ఇంజనీరింగ్, సైన్సెస్) డాక్టర్ ఎ రమేష్, రిజిస్ట్రార్ డాక్టర్ జి సురేష్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం హెడ్ డాక్టర్ మాకినీడి రాజాబాబు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలి.

* వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 27**:ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు.శనివారం మండల కేంద్రమైన కిర్లంపూడి లో ముత్తూట్ మినీ ఫైనాన్షియల్ లిమిటెడ్ బ్రాంచ్ ముద్రగడ గిరిబాబు చేతుల మీదుగా శనివారం రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. జోనల్ మేనేజర్ నిరంజన్ కుమార్, జోనల్ అడ్మిన్ సత్యం,బ్రాంచ్ మేనేజర్ వేణు కుమార్, అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముద్రగడ గిరిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 985 ముత్తూట్ మీని ఫైనాన్స్ బ్రాంచ్ లు ఉన్నాయి అన్నారు. తమ బ్రాంచ్ ల ద్వారా చిన్న తరహా వ్యాపారవేత్తల కోసం అతి తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. వీటితో పాటు ఆరోగ్య భీమా వంటివి ఖాతాదారులకు లబ్ధి చేకూరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ వెంకట్రావు మార్కెటింగ్ మేనేజర్ శ్రీ వంశీ, జగపతినగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు, శరకణం భద్రం, బుద్ధ సాయి బాబా ,శరకణం తాతాజీ, ఐజి, కురుమళ్ళ చిన్ని,కె, వెంకటరమణ,సత్తిబాబు, పి వీరబాబు తదితరులు ఉన్నారు.

# ద్రాక్షారామ భీమేశ్వర స్వామి నిత్య అన్నదాన ట్రస్ట్‌కు రూ.లక్ష విరాళం



**రామచంద్రపురం/ద్రాక్షారామం పెన్ పవర్, డిసెంబర్ 27**:విశాఖపట్నం నివాసులు స్వర్గీయ కవికొండల వెంకట్రావు స్మారకంగా, ఆయన సతీమణి కవికొండల అప్పలనర్సమ్మ ద్రాక్షారామ శ్రీ మాణిక్యంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి నిత్య అన్నదాన ట్రస్ట్‌కు రూ. 1,00,000/- (ఒక లక్ష రూపాయలు) విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారిణి అల్లు వెంకట దుర్గా భవాని దాతకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం స్వామివారి, అమ్మవారి ఫోటో ప్రసాదాన్ని దాతకు అందజేశారు.ఈ విరాళం ద్వారా నిత్య అన్నదాన కార్యక్రమానికి మరింత బలం చేకూరుతుందని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

# కృష్ణవరంలో ఘనంగా ఆర్‌ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు.

* ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 27:** కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామంలో ఆర్ఎస్ఎస్ శతాబ్దాలు శనివారం ఘనంగా నిర్వహించారు ప్రత్తిపాడు ఖండ కిర్లంపూడి రెవెన్యూ కృష్ణవరం సంఘ మండలంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని కృష్ణవరం శివాలయం వద్ద హిందూ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కిర్లంపూడి మండలం బిజెపి పూర్వాధ్యక్షులు యడాలి రాంబాబు పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధ్యక్షులు గా బొదిరెడ్ల సుబ్బారావు , ముఖ్య అతిథులుగా కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు, బిజెపి నాయకులు అల్లు శివరామ కృష్ణ,కంటా కాశీ విశ్వనాథం, వానపల్లి గంగాధర్, పెండ్యాల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దొడ్డా అప్పారావు, బుద్ధ పెద్దకాపు, జ్యోతుల దుర్గాప్రసాద్, జల బాబు, బోనగిరి కాశీనాథ్ విశ్వనాథం, చిన్నబ్బాయి, బాబురావు, రామచంద్రరావు, సత్యనారాయణ, రాంబాబు, మహిళాలు, విజ్ఞాన భారతి పాఠశాల సిబ్బంది, సుమారు 100 మంది హిందూ బంధువులు పాల్గొన్నారు. సంస్కృత కార్యక్రమాలు, విజయవంతంగా నిర్వహించారు.

# ఆదిత్య మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే



**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్, 27:** గండేపల్లి మండలం ఆదిత్య విద్యా సంస్థలకు చెందిన మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, తెలిపారు ఈ సందర్భంగా జరిగిన సదస్సుకు ముఖ్య అతిథిగా ఓ.ఎన్.జి.సి. మాజీ చీఫ్ జనరల్ మేనేజర్. డా. పి.ఆర్.కె.రాజు పాల్గొన్నారు. . కళాశాలలో బి.బి.ఏ. ఎం.బి.ఏ. (ఇంటిగ్రేటెడ్), ఎం.బి.ఏ., వీరూ 2023, 2024 , మరియు 2025 విద్యా సంవత్సరంలో విభాగాలలో చదువు పూర్తి చేసిన విద్యార్థులకు డిగ్రీ పట్టాలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే యొక్క ముఖ్య ఉద్దేశం గురించి వివరించారు. కళాశాలలో చదువుకున్న రోజులు గడిపిన స్నేహ బాంధవ్యాలు, ఉపాధ్యాయులతో మనం నడుచుకునే విధానం ఇవి అన్నీ మన జీవిత కాలంలో మధురానుభవం గా మిగిలిపోతాయి.. ఇప్పటి వరకు గడిచిన జీవితం వేరు రాబోవు రోజుల్లో జీవితం పట్ల బాధ్యత మనకంటూ ఒక గుర్తింపు కోసం వేరు వేరు దారిలో ప్రయాణం చేయడం తో వివిధ రంగాలలో మనం స్థిర పడవలసి వస్తుంది. మనం నేర్చుకున్న విజ్ఞానం జీవితంలో అన్వయించు కొని బంగారు భవిష్యత్ కు బాటలు చేసుకోవాలని సూచించారు. డా. ఎం.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో చదువు పూర్తి చేసిన విద్యార్థులకు మంచి భవిష్యత్ కోసం కృషి చేస్తున్నామని అన్నారు. డీన్. రవి తంగజన్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. గ్రాడ్యుయేషన్ డే లో డిగ్రీ పట్టా తీసుకున్న విద్యార్థులు మాట్లాడుతూ ఆదిత్య వంటి అత్యున్నత ప్రమాణాలు గల క్రమశిక్షణ గల కళాశాలలో చదవడం తమ పూర్వజన్మ సుకృతం అని యాజమాన్యం సహకారం గురువు ల వాత్సల్యం ఎప్పటికీ మర్చిపోలేము అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డా. బి.సౌజన్య, ప్రో. ఎం. గోవర్ధన్ రెడ్డి, డా. కమేరా షేక్ , ఉపాధ్యాయ విభాగం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ఆటపాటలతో సాంప్రదాయ నృత్యాలతో కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది.

# పింఛన్ లబ్ధిదారులు ఈ నెల 31న అందుబాటులో ఉండాలి

ఎంపీడీవో సత్య హరి కృష్ణ

**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్ ,27**:ఎన్టీఆర్ భరోసా పింఛను స్కీము లబ్ధిదారులు ఈనెల 31వ తేదీన అందుబాటులో ఉండే విధంగా చూడాలని మండలంలో గ్రామ కార్యదర్శిలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు సొమ్ము 31వ తేదీ బుధవారం లబ్ధిదారులకు అందజేయబడుతుందని లబ్ధిదారులకు పించర్ల సొమ్ము అందించే అధికారులు అందుబాటులో ఉండాలని అలాగే లబ్ధిదారులకు అందజేయబడతాయి అని తెలియపరచాలన్నారు. అలాగే లబ్ధిదారులు ఎవరైనా ఉంటే రెండవ తేదీ మాత్రమే అందజేయబడతాయని ప్రతి ఒక్కరికి తెలియపరచాలని తెలిపారు.



# ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం.ఎం నాయక్ సుడిగాలి పర్యటన....



**అడ్డతీగల, పెన్ పవర్, డిసెంబర్ 27:** మండలంలో ఏకలవ్య, ఏ.పీ. ఆర్ పాఠశాల ను సందర్శించి, విద్యార్థుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఆశ్రమ పాఠశాల బాలికలతో కొద్దిగా సేపు ముచ్చటించిన అనంతరం, మెనూ ప్రకారం ఆహారాన్ని అందిస్తున్నారో లేదో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలు ఆహారం తినే ముందు చేతులు శుభ్రంగా కడుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థినిల లీడర్లు కు పలు సూచనలు ఇచ్చారు. ఏ విద్యార్థిని అపశుభ్రంగా ఉన్న వారిని వెంటనే డార్మెట్రీకి పంపించి శుభ్రంగా రమ్మని సూచించాలని తెలిపారు . పాఠశాలలోని హెచ్.ఎం పూర్తి బాధ్యత వహించడం కష్టతరమవుతుందని , ప్రతి టీచర్ మరియు లోకో టీచర్ కూడా బాధ్యత వహించాలని తెలిపారు. లోకో టీచర్ ఆ క్లాస్ యొక్క విద్యార్థినిలకు ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. బాత్రూం మరమ్మత్తులు తక్షణమే చేయించాలని ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కి ఆదేశాలు జారీ చేశారు. సీనియార్టీ ప్రకారం ప్రధానోపాధ్యాయుల్ని నియమించాలని అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయురాలు అందరూ రాత్రి 9 గంటల వరకు పాఠశాలలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ చైర్మన్ చోళ. బొజ్జి రెడ్డి, రంపచోడవరం ప్రాజెక్ట్ అధికారి స్మరణ రాజ్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఈ. స్వప్న కుమారి, డిప్యూటీ డైరెక్టర్ రుగ్మండయ్య , ఏ. టి. డబ్ల్యూ, జనసేన నాయకులు తాటికొండ.రాజేంద్ర, అడ్డతీగల ఎస్సై బి.వినోద్, పోలీస్ సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఉంగుటూరు ఎమ్మెల్యే శ్రీ పి. ధర్మరాజు ని కలిసిన డా వై ఎస్ ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. కె. ధనుంజయరావు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 27.**డా వై ఎస్ ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. కె. ధనుంజయరావు , శనివారం ఉంగుటూరు శాసనసభ్యులు శ్రీ పి. ధర్మరాజు వారి క్యాంప్ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలసి, పుష్పగుచ్ఛం అందచేసి, శాలువ తో సత్కరించారు.

ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు , విద్యాశాఖ మంత్రివర్యులు లోకేష్ తనకు ఇచ్చిన అవకాశానికి

కృతజ్ఞతలు తెలియచేశారు.

ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, రైతు పొలాలకి, ఉద్యాన విశ్వవిద్యాలయానికి నిరంతర అనుసంధానం ఉండేలా చూడాలని కోరారు.

ఉద్యాన విశ్వవిద్యాలయం విద్యార్థులు తమ ఆలోచనలతో ఉద్యాన రంగంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలగా మారాలని తమ ప్రభుత్వ ఆలోచన", అని తెలియచేశారు.

డా వైయస్ ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం నకు తన సహకారం ఎల్లప్పుడు ఉంటుందని శాసనసభ్యులు తెలియచేశారు.......

# వల్లూరుపల్లి గ్రామంలో 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు శంకుస్థాపన

* ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్.డిసెంబర్ 27**:పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గం, పెంటపాడు మండలంలో వల్లూరు పల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు కి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్. జనసేన మండలాధ్యక్షుడు పుల్ల బాబి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ సిసి రోడ్డును త్వరితిగా పూర్తిచేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను, ఆదేశించారు. గత ప్రభుత్వంలో రోడ్డులు లేని దుస్థితి, విద్యుత్ దీపాలు లేని దుస్థితిని, మనం చూసాం. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అనుభవంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆలోచనలతో గ్రామాలన్నీ అభివృద్ధి చెందుతున్నాయి అన్నారు. ఎన్ ఆర్ జి ఎస్ నిధులనుండి 12 కోట్ల రూపాయలు పనులు అభివృద్ధి జరిగిందన్నారు. అదేవిధంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 14.16 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేశారన్నారు. రాచర్ల రోడ్డును కూడా పూర్తి చేస్తామన్నారు. సీఎం నిధులతో మెయిన్ రోడ్డు ను పూర్తి చేయగలుగుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వంతో తాడేపల్లిగూడెం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. ఎంపీపీ కట్టు బోయిన వెంకటలక్ష్మి, పసల అచ్యుతం, పేతిన గిరిధర్, పాతూరి రాంప్రసాద్ చౌదరి, పసల కొండ, పాలూరి వెంకటేశ్వరరావు, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్, కోడే కాళీ,గ్రామ సర్పంచ్ ఎంపీటీసీలు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారికి తోమాల సేవ అర్చన అభిషేకం నక్షత్ర హారతి పవళింపు సేవ.

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 27.** కుంచనపల్లి ద్వారకా నగర్ లో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో పెద్దింటి సాయి హరీష్ ఆచార్యులు ఆధ్వర్యంలో, ఎల్ఐసి త్రిమూర్తులు శ్రీమతి వినయశ్రీ వారి కుటుంబ సభ్యులు స్వామివారికి సుప్రభాత సేవ తోమాల సేవ అర్చన అభిషేకం నక్షత్ర హారతి పవళింపు సేవ కార్యక్రమాలు చేపట్టినారు.

ఈ కార్యక్రమంలో త్రిమూర్తులు మాట్లాడుతూ ఇక్కడ ఈ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాసంలో మాకు సుప్రభాత సేవ దొరకడం మా కుటుంబ సభ్యులు అదృష్టమని, ఇక్కడ ఈ సేవ చేస్తున్నంత సేపు కూడా మాకు పెద్ద తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సుప్రభాత సేవ చేస్తున్నప్పుడు ఎటువంటి తన్మయత్వం కలిగినదో ఇక్కడ కూడా మాకు అదే తన్మయత్వం కలిగినదని, ఇక్కడ ఈ ఆలయం అంచలంచలుగా ఎదుగుతూ ప్రతి శనివారం కూడా వేలాది భక్తులు స్వామి వారి దర్శన భాగ్యం చేసుకుంటున్నారని, మాకు ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన కమిటీ సభ్యులు అందరికి కూడా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసినారు.

ఆలయ ట్రస్ట్ చైర్మన్ దాసరి మల్లికార్జునరావు మాట్లాడుతూ ఎవరైనా భక్తులు ఇక్కడ పెళ్లిరోజు పుట్టినరోజులకు సుప్రభాత చేయించుకోవాలనుకుంటే కమిటీ వారిని సంప్రదించాలని అలానే 30/12 /2025 అనగా ఈ మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో కూడా భక్తులు పాలుపంచుకుని స్వామివారి కరుణాకటాక్షాలు పొందవలెనని, అలాగే ఇక్కడ ఈ స్వామివారు ఏడువారాల స్వామిగా ప్రసిద్ధి చెందినారని భక్తులు ఏడు వారాల వచ్చి వారి యొక్క కోర్కెలు నెరవేర్చుకుంటున్నారని వివరించినారు.

ఈ కార్యక్రమంలో లైన్ డివిపి విశ్వేశ్వరరావు శ్రీమతి సుబ్బలక్ష్మి, ఆలయ కమిటీ సభ్యులు ఆత్కూరి పవన్ కుమార్, కామేశ్వరరావు ,నాగరాజు నాగేశ్వరరావు, జగదీష్ ,రాజేష్ సేవలు అందించినారు.



# కూటమి హయాంలో ఆత్రేయపురం మండలానికి సమగ్ర అభివృద్ధి

**తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలం: ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 27:**ఆత్రేయపురం మండలం కూటమి ప్రభుత్వ హయాంలో సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు స్పష్టం చేశారు. శనివారం ఆత్రేయపురంలో ముదునూరి వెంకటరాజు స్వగృహంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆత్రేయపురం మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. బొబ్బర్లంక – వద్దపర్రు రహదారి పనులు త్వరలో పూర్తి కానున్నాయని పేర్కొన్నారు.

కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని టెంపుల్ టూరిజం లో భాగంగా అభివృద్ధి చేస్తున్నామని, తద్వారా ప్రాంతానికి మరింత ఖ్యాతి లభిస్తుందని తెలిపారు. వచ్చే నెల 11, 12, 13 తేదీల్లో నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలను రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచేలా ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. డ్రాగన్ బోట్ రేసులు, ఈత పోటీలు, లొల్లలాకుల వద్ద ఫుడ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా

నిలవనున్నాయన్నారు. లొల్లలాకుల పునర్నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీలు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి ముఖ్యమంత్రి సహాయ నిధి అందేలా చర్యలు తీసుకుంటున్నామని, పాస్టర్లకు నెలకు రూ.5 వేల చొప్పున ఒకేసారి రూ.60 వేల ఆర్థిక సహాయం అందించామని తెలిపారు.డ్వాక్రా మహిళలు, యువత స్వయం ఉపాధి సాధించేందుకు ఎంఎస్ఎంఈ సదస్సులు నిర్వహించామని, సబ్సిడీ రుణాలపై అవగాహన కల్పించేందుకు రావులపాలెంలో కార్యాలయం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 'సూపర్ పాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో కష్టపడి పనిచేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ప్రశంస పత్రాలు అందజేశామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ ఐక్యమత్యంతో కలిసి పనిచేసి కూటమి సత్తా చాటాలని, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలను గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ పదవులు, దేవాలయాల పాలక మండలి పదవులు పొందిన వారిని సత్కరించారు.ఈ సమావేశంలో ఆకుల రామకృష్ణ, ముదునూరి వెంకటరాజు, కాయల జగన్నాథం, ముళ్లపూడి భాస్కరరావు,మారి శెట్టి వెంకటేశులు, మద్దూరి సుబ్బారావు, నాగిరెడ్డి సత్యనారాయణతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాడపల్లి వెంకన్న నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన బండారు



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 27:**కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం భక్తిశ్రద్ధల మధ్య శ్రీ స్వామి వారి 2026 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కొత్తపేట
శాసనసభ్యులు బండారు సత్యానందరావు ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం కోనసీమ ప్రజల ఆరాధ్య దైవక్షేత్రమని పేర్కొన్నారు. స్వామి వారి కృపతో ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

భక్తులకు మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు ఆలయ పాలకమండలి చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్యే తెలిపారు. భక్తుల విశ్వాసానికి అనుగుణంగా ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పాలకమండలి పనిచేస్తోందన్నారు. 2026 సంవత్సర క్యాలెండర్ ద్వారా స్వామి వారి ఉత్సవాలు, పూజా కార్యక్రమాల పూర్తి వివరాలు భక్తులకు సులభంగా అందుబాటులోకి వస్తాయని చెప్పారు.ఆలయ నిర్వహణలో పారదర్శకత పాటిస్తూ, భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు, ఆలయ అధికారులు, అర్చకులు, పాలకమండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు.

# దాతలకు సన్మానం




**కాత్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 27**

కాత్రేనికోన మండలం, కుండలేశ్వరం గ్రామంలోని శ్రీ కుండలేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించేందుకు సహకరించిన దాతలకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో, ప్రభుత్వ విప్ ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి గురించి మాట్లాడుతూ, రాబోయే పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి అవసరమైన గ్రాంట్లు, సహాయ సహకారాలు అందిస్తున్నట్టు తెలిపారు. అన్నదానానికి సహకరించిన దాతల సేవాభావాన్ని అభినందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తదేపా నాయకులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, పిఎస్ఎన్ రాజు, స్టేట్ ఆక్వా బోర్డు డైరెక్టర్ విత్తనాల బుజ్జి, రవి వర్మ, తదితరులు పాల్గొన్నారు.

# చెయ్యేరులో దివ్యాంగుల దినోత్సవం సంబరాలు



**కాత్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 27:**దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కాత్రేనికోన మండలం చెయ్యేరు జెడ్పీ హై స్కూల్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అమలాపురం పార్లమెంట్ సభ్యులు ఎంపీ హరీష్ మాధుర్ ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా భవితా స్కూల్‌లో చదువుతున్న దివ్యాంగ విద్యార్థుల అవసరాలను గుర్తించి, పెద్దల ఆర్థిక సహకారంతో భవితా స్కూల్‌కు అవసరమైన ఉపకరణాలు, పరికరాలను ఉచితంగా పంపిణీ చేశారు.
దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ నిలుస్తుందని, వారి సంక్షేమం, విద్యా అభివృద్ధికి అవసరమైన అన్ని విధాలా సహకారం అందిస్తుందని ఈ సందర్భంగా దాట్ల సుబ్బరాజు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కూటమి సీనియర్ నేతలు సర్పంచ్ చెల్లి సురేష్, నడిపల్లి సుబ్బరాజు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, పి ఎస్ ఎన్ రాజు, దాట్ల పవన్, నాగభూషణం,రవి వర్మ, వంగ దుర్గ బాబు,కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**పెన్ పవర్ డిసెంబర్ 27**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలోఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు బీసీ చైతన్య వేదిక ను శనివారం సభ ప్రాంగణమును పరిశీలిస్తున్న బీసీ నాయకులు ఈతకోట సెంటర్‌లో, జమీందార్ కాంప్లెక్స్ ఎదురుగా, నేషనల్ హైవే పక్కన జరగనున్న బీసీ భారీ బహిరంగ సభకు సర్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతీయ అధ్యక్షులు వీరవెల్లి శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించిన సమీక్షలో సభ నిర్వహణ, సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లను విశ్లేషించారు. రామచంద్రాపురం నియోజకవర్గానికి చెందిన బీసీ శెట్టి బలిజ సామాజిక వర్గ యువ నాయకుడు రెడ్డి సురేష్‌ను కోనసీమ



జిల్లా బీసీ చైతన్య వేదిక యువ నాయకుడిగా నియమిస్తూ బాధ్యతలు అప్పగించారు. బీసీ చైతన్య వేదిక నాయకులు, కార్యకర్తలు సభ విజయవంతం కావడానికి అన్ని ఏర్పాట్లను సజాగ్రతగా చూస్తున్నారని తెలిపారు.

# కాకినాడ కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం 'రెవెన్యూ క్లినిక్'

**డిసెంబర్ 29 నుంచి పీజీ ఆర్ ఎస్ లో ప్రత్యేక నిర్వహణ**

**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 27:**ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా, రెవెన్యూకు సంబంధించిన అర్జీలను పరిష్కరించేందుకు ఇకనుంచి 'రెవెన్యూ క్లినిక్' ను ప్రత్యేకంగా నిర్వహించనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు తెలిపారు.ఈ రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం డిసెంబర్ 29, నుంచి ప్రతి సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లోని వివేకానంద హాల్‌లో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని రెవెన్యూ డివిజనల్ అధికారులు (ఆర్డీవోలు), తహసీల్దారులు పాల్గొని, ప్రజల నుంచి వచ్చిన రెవెన్యూ సంబంధిత అర్జీలను పరిశీలించి పరిష్కారం చూపుతారని పేర్కొన్నారు.
కావున రెవెన్యూకు సంబంధించిన సమస్యలు కలిగిన అర్జీదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు కలెక్టర్ తరపున జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు ప్రకటన విడుదల చేశారు.

# రేఖపల్లి జంక్షన్,వద్దవాహనాలు తనిఖీ

**-ఎస్.ఐ.సంతోష్,కుమార్,పోలీసు సిబ్బంది.**

**వి.ఆర్.పురం పెన్.పవర్.డిసెంబర్.28**

మండలంలోని రేఖపల్లి,వి.ఆర్.పురం జంక్షన్, వద్దశనివారం వి.ఆర్.పురం ఎస్.ఐ.సంతోష్, కుమార్,పోలీసు సిబ్బంది.వాహనాలు తనిఖీ చేశారు.ఈసందర్భంగా వి.ఆర్.పురం ఎస్.ఐ. సంతోష్,కుమార్,మాట్లాడుతూ మండలంలోని వాహనదారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్,లు కలిగి ఉండాలని,వాహనాలలోప్రయాణికులను పరిమి తికిమించిఎక్కించరాదని,ప్రధానరహదారులపైన వాహనాలనునడిపేటప్పుడు వాహనదారులు తగు జాగ్రత్తలుతీసుకోవాలని,వాహనదారులకుచూసిం చారు. ఈకార్యక్రమంలోఎస్.ఐ.సంతోష్,కుమార్,




పోలీసుసిబ్బంది.వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# జనార్ధనస్వామి దర్శించుకున్న సీహెచ్‌సీ సూపరింటెండెంట్ దంపతులు.




**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 27;**నవజనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత జనార్ధన స్వామి వారిని ధనుర్మాసం శనివారం సందర్భంగా ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రి (సీహెచ్సీ) సూపరిండెంట్ డాక్టర్ శివశంకర్, డాక్టర్ అనూష దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు సాదర స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు డా.శివశంకర్ దంపతులను సత్కరించారు. పురాతన ఆలయాన్ని సందర్శించడం ఆనందంగా ఉందని వారు తెలిపారు.

# ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తాం

:ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 27.** ప్రజల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని స్థానిక శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. గూడెం మండలం ఆరుగొలను గ్రామంలో అగ్ని ప్రమాదానికి గురైన వ్యక్తికి వైద్య సాయం కోసం ఎల్ఓసి అందజేశారు. ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగొలను గ్రామానికి చెందిన చింత ధనలక్ష్మి అగ్ని ప్రమాదానికి గురైందని ఆమెను మెరుగైన చికిత్స కోసం రాజమండ్రి ఆసుపత్రికి తరలించామని అన్నారు.వైద్య ఖర్చులకోసం రూ. 5,50,000 లకు ఎల్ ఓ సి వైద్య ఖర్చులు నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వమంజూరు చేశామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల సమస్య ల పరిష్కారం కోసం అంకిత భావం తో పనిచేస్తుందని అన్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కు, కూటమి ప్రభుత్వానికి బాధితుల కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల మధ్యే సమస్యల పరిష్కారం - ప్రజాదర్బార్‌కు కూటమి ప్రభుత్వం నిబద్ధత

★ కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం




**కాకినాడ రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 27:**ప్రజల సమస్యలు కార్యాలయాల్లో కాదు, ప్రజల మధ్యే పరిష్కారం కావాలన్న దృఢ సంకల్పంతో కూటమి ప్రభుత్వం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం స్పష్టం చేశారు.కాకినాడ రూరల్ నియోజకవర్గం కార్పొరేషన్ పరిధిలోని 1, 2, 3 డివిజన్లకు ఉదయం ఆర్ఆర్ నగర్‌లోని శుభం కాపు కల్యాణ మండపంలో,అలాగే 42, 47, 48, 49, 50 డివిజన్లకు మధ్యాహ్నం నరసన్నగర్ మున్సిపల్ స్కూల్‌లో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నగర పాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నేరుగా ప్రజల అర్జీలను స్వీకరించి, వాటిపై సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ,"ప్రజాదర్బార్ కొత్త రాజకీయ ప్రయోగం కాదు.ఇది ప్రజల పాలనకు ప్రతీక.గతంలో రాజులు ప్రజల మధ్యకు వచ్చి వారి బాధలు విన్నట్లే,అదే సంప్రదాయాన్ని నేటి కూటమి ప్రభుత్వం తిరిగి తీసుకొచ్చింది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పాలన ఇప్పుడు గడప దాటి ప్రజల వద్దకు వచ్చింది" అని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ,"ప్రజాదర్బార్ కేవలం వినికిడి కార్యక్రమం మాత్రమే కాదు. వచ్చిన ప్రతి అర్జీపై ఫైల్ కదలాలి, పరిష్కారం కనిపించాలి. అదే మా బాధ్యత" అని స్పష్టం చేశారు.నగర పాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారా యణ మాట్లాడుతూప్రజాదర్బార్‌లో వచ్చిన అర్జీలను విస్మరించే ప్రసక్తే లేదని, ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో పనిచేస్తుందని భరోసా ఇచ్చారు.ఈ ప్రజాదర్బార్‌లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇళ్ల పట్టాలు, రేషన్ కార్డుల సవరణలు, కొత్త రేషన్ కార్డులు, వృద్ధులు%–%వితంతువులు%–%దివ్యాంగుల పింఛన్లు వంటి అంశాలతో పాటు డ్రైనేజ్ సమస్యలు, దోమల నిర్మూలన, వీధి కుక్కల బెడద వంటి స్థానిక సమస్యలపై అధికారులకు నేరుగా అర్జీలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాస్, హెల్త్ ఆఫీసర్ డా. పృథ్వీచరణ్, ఏసీపీ శ్రీధర్, టీఆర్‌వో శైలజ, మేనేజర్ సీతారాం, అకౌంటెంట్ రామశాస్త్రి, కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 31 న పింఛన్లు పంపిణీ

# అడ్డతీగల ఎంపీడీవో కుమార్..



**అడ్డతీగల, పెన్ పవర్,డిసెంబర్ 27:** కొత్త సంవత్సరం సందర్భంగా ఒక్కరోజు ముందుగా పింఛన్లు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందని అడ్డతీగల ఎంపీడీవో కుమార్ తెలిపారు. అన్ని గ్రామ సచివాలయానికి ఈనెల 30 వ తేదీ నాటికి సంబంధిత బ్యాంకులకు నగదు ఏర్పాటు చేయాలని సమాచారం ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. పింఛనుదారులు ఎవరైనా అందుబాటులో లేకపోతే వారికి జనవరి 2వ తేదీ నాటికి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలో మొత్తం పింఛనుదారులు 5242 ఉన్నారని ప్రతి పింఛనుదారుడు ఈ అవకాశాన్ని ఒక్కరోజు ముందే సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

# అర్హులను తొలగించి అనర్హులను చేర్చారు

- సర్వం త్యాగం చేస్తున్న పోలవరం నిర్వాసితులలో ఆగ్రహం
- రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన నిర్వాసితులు
- నిర్వాసితులను శాంతింపజేసిన ఎస్ ఐ రామకృష్ణ



**కూనవరం,పెన్ పవర్,డిసెంబర్ 27.** ఆంధ్ర రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే పోలవరం ప్రాజెక్టు కట్టాలని ఆనాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రం విడిపోతున్న సమయంలో ఏడు మండలాలను ఆంధ్రాలో విలీనం చేస్తేనే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తానని ఆనాడు అన్నారు.పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితుల త్యాగం మరువలేనిదని చెప్పారు. ప్రాజెక్ట్ పూర్తి అవుతున్న తరుణంలో విలీన మండలాల ప్రజల్లో ఆందోళన మొదలైంది.ఒకవైపు అధికారులు ఇంటి స్ట్రక్చర్ వేల్యూషన్ అమౌంట్ ఇంటి యజమానుల ఖాతాలో జమ అయ్యి నిర్వాసితులు సంతోషిస్తున్న తరుణంలో ఆర్ అండ్ ఆర్ రూపంలో వారి సంతోషం ఆగ్రహంగా మారింది.మండలంలోని టేకుబాక గ్రామంలోని అర్హులైన నిర్వాసితులను తొలగించి, అనర్హులను ఆర్ అండ్ ఆర్ పిడిఎఫ్ లో చేర్చడంతో తాసిల్దార్ కార్యాలయం ముందు రోడ్డుపై బైఠాయించి నిర్వాసితులు నిరసన తెలిపారు.టేకుబాక గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఇక్కడే పుట్టి,ఇక్కడే పెరిగి,ఉన్న ఇంటిని,ఉన్న భూమిని సర్వం త్యాగం చేస్తుంటే అధికారులు మాపై వివక్ష చూపడం న్యాయం కాదని అన్నారు.టేకుబాక గ్రామంలో నిర్వహించిన ఆర్ అండ్ ఆర్ గ్రామ సభలో 164 మంది అర్హుల జాబితాను చింతూరు ఐటిడిఏ పిఓ సమక్షంలో పేర్లు చదివి వినిపించారని గ్రామ ప్రజలు అన్నారు.ఆర్ అండ్ ఆర్ ఫైనల్ లిస్టును తాసిల్దార్ విడుదల చేసిన జాబితాలో,గతంలో పిఓ సమక్షంలో అర్హుల జాబితాను గ్రామ సభలో చదివి వినిపించిన పేర్లు ఎందుకు లేవని అధికారులను టేకుబాకా గ్రామ ప్రజలు నిలదీశారు.అర్హులను తొలగించి అనర్హులను చేర్చారని సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితుడు పరిస్థితి ఏమిటని అన్నారు.164 మంది నిర్వాసితులలో అర్హులైన 24 మందిని ఎందుకు తొలగించారని ఇది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.తక్షణమే అర్హులైన వారిని చేర్చాలని, అనర్హులను తొలగించాలని నిరసనలో తెలిపారు.నిర్వాసితులు రోడ్డుపై బైఠాయించడంతో రోడ్డుపై అటు ఇటు వాహనాలు నిలిచిపోవడంతో స్థానిక ఎస్ ఐ రామకృష్ణ నిర్వాసితులతో మాట్లాడి మీకు న్యాయం చేస్తామని ఎవరు అధైర్య పడవద్దని మీకు న్యాయం చేయడం కోసమే మేమున్నామని అనడంతో నిర్వాసితులు శాంతించారు.తాసిల్దార్ ధర్మేంద్ర సెలవులో ఉన్నందున నిర్వాసితులతో తాసిల్దార్ చరవానితో మాట్లాడి సోమవారం నాడు మీ గ్రామానికి వచ్చి ఎంక్వయిరీ చేసి అర్హులైన నిర్వాసితులకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.

## దండు సాయి ఆకాష్ వర్మ మెమోరియల్ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు



**రావులపాలెం పెన్ పవర్ డిసెంబర్ 27:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామం లో శనివారం 10వ రాష్ట్ర స్థాయి దండు సాయి ఆకాష్ వర్మ మెమోరియల్ నెట్ బాల్ పోటీలను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన, జెండా వందనం, సాయి ఆకాష్ వర్మ ఆత్మశాంతి మైదానంలో మార్చ్ ఫాస్ట్ ద్వారా ఘనంగా ప్రారంభించారు.

ఎమెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, ఈ పోటీలు సుబ్రమణ్యం వర్మ, సుజాతమ్మ దంపతులు ఏర్పాటు చేసినవి అని పేర్కొన్నారు. నెట్ బాల్‌లో ప్రతిభ చూపి అకాల మరణానికి గురైన సాయి ఆకాష్ వర్మ స్మారకార్థంగా ఈ పోటీలు నిర్వహించబడ్డాయని,క్రీడాకారులకు కుల, మత, ప్రాంతీయ భేదాలు ఉండకూడదని, మట్టిలో మాణిక్యాల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో వెలుగొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, ముదునూరి వెంకటరాజు, గుత్తుల రాంబాబు, కొప్పిశెట్టి ప్రసాద్ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. 13 జిల్లాల నుంచి తరలివచ్చిన క్రీడాకారులను ప్రోత్సహిస్తూ నిర్వాహకులు ఈ బృహత్తరమైన పోటీలను ఘనంగా నిర్వహించారు.

## శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 27 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు 12 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 1,20,860 అన్నదాన విరాళాల ద్వారా రూ. 61,519, కేశ ఖండన ద్వారా రూ. 3,000 తులాభారం ద్వారా రూ. 300, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 19,035, మొత్తం రూ. 2,04,714 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం, సుమారు మూడు వేల రెండు వందల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ మొయిళ్ళ సంధ్య, ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ సామగ్రి పంపిణీ.

- వెంకట సూర్య హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 27;** ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంలో భాగంగా నిరుపేద కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ఉచిత గ్యాస్ కనెక్షన్లను అందిస్తుందని వెంకట సూర్య హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ అధినేత ఈదల చినబాబు అన్నారు.శనివారం ఆలమూరు మండలంలోని పెనికేరు గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఉచితంగా గ్యాస్ స్టవ్, నిండు సిలిండర్, రెగ్యులేటర్, పైపు, బాండ్లను వెంకట సూర్య హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీస్ వారు 16 మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ రాజు పాల్గొని స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు స్వయంగా సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఈదల చిన్నబాబు మాట్లాడుతూ, ఉజ్వల యోజన పథకం ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఉచితంగా గ్యాస్ సిలిండర్ సహా అవసరమైన సామగ్రి అందించబడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల గ్యాస్ స్కీమును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే గ్యాస్ సామగ్రిని పొందిన లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఈ పథకం తమ కుటుంబ జీవితాల్లో పెద్ద మార్పు తీసుకొస్తుందని పేర్కొన్నారు. మహిళల ముఖాలలో ప్రత్యేకమైన సంతోషం కనిపించగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావులకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ ప్రెసిడెంట్ గొడవర్తి సూర్య భాస్కరరావు, జనసేన గ్రామ పార్టీ ప్రెసిడెంట్ గోపు గోపాలకృష్ణ, కొమిశెట్టి రఘు,కొమ్ము నారాయుడు, గన్ని రామన్న చౌదరి, కుడుపూడి కొండ, గుత్తుల శ్రీకృష్ణ, మేకా రామన్న , వంటిపల్లి సురేష్, కోన శ్రీనివాస్(దత్తుడు),పంచాయతీ కార్యదర్శి అయ్యన్న,లబ్ధిదారులు, హెచ్.పీ గ్యాస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల అధిక వినియోగం వల్ల భూసారం పై ప్రభావం

నందరాడ ఆర్ ఎస్ కే, పిహెచ్సి, అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 27:** రాజానగరం మండలం నందరాడ ప్యాక్ సొసైటీ, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, అంగన్వాడి కేంద్రాలను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా కేంద్రాలలో నిర్వహిస్తున్న సేవలు, పనితీరు గురించి సిబ్బందితో వివరంగా సంభాషించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ఎరువులు ఎక్కువగా వినియోగిస్తే అధిక దిగుబడులు వస్తాయన్నది కేవలం అపోహ మాత్రమేనని, వాస్తవంగా ఉపయోగం కంటే భూమికి నష్టం ఎక్కువగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎరువుల అధిక వినియోగం వల్ల భూసారం దెబ్బతింటుందన్నారు. రైతు సేవా కేంద్రం సిబ్బంది రైతులకు ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎరువుల వినియోగాన్ని తగ్గించి, మేలైన దిగుబడులు సాధించేందుకు సూక్ష్మ పోషకాలు వినియోగంపై అవగాహన కార్యక్రమాలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. డ్రోన్ టెక్నాలజీని గ్రూపులుగా సమర్ధవంతంగా వినియోగిస్తే ఎరువుల ఖర్చు తగ్గి మంచి దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు.నందరాడ పీహెచ్‌సీలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో నిర్వహిస్తున్న వైద్య సేవలు, పని భారం, కార్యకలాపాలు, రికార్డుల నిర్వహణ పై ప్రశ్నించడం జరిగింది. అనంతరం నందరాడ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ కీర్తి చేకూరి అక్కడి చిన్నారులతో మమేకమయ్యారు. పిల్లల పేర్లు, వారి యొక్క స్నేహితుల వివరాలు వారి నుంచి తెలుసుకుంటూ వారిలో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా చిన్నారులతో ఆటలు ఆడించి, పిల్లలు ఆలపించిన జాతీయ గీతాన్ని విని ప్రత్యేకంగా అభినందించారు. చిన్నారుల్లో ఆసక్తి పెంచే క్రమంలో వినూత్నంగా ఆలోచిస్తూ వారికి తగిన ప్రోత్సాహం అందించాలని కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. ఈ తనిఖీలలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవ రావు, జిల్లా సహకార అధికారి ఎం. వెంకట రమణ, రాజానగరం తహసిల్దార్ దేవి , ఇతర సమన్వయ శాఖల సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా.

### -ముదునూరి మురళీకృష్ణంరాజు



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 27:** నిరుపేద కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు.ప్రత్తిపాడు మండలం వెంకటనగరం గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు మాదాసు శివ కొంతకాలంగా కాలికి గాయంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ముదునూరి మురళీకృష్ణంరాజు శనివారం మాదాసు శివను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్బంగా శివ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి ధైర్యం చెప్పారు. ఈ సందర్బంగా మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో నిరుపేద కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని తెలియజేసారు.ఈకార్యక్రమంలో వైస్సార్సీపీ గ్రామ అధ్యక్షుడు ఏనుగు మార్నిబాబు,వైస్సార్సీపీ నాయకులు వెలుగుల రాజుబాబు,ముప్పిడి నూకరాజు,బైపా దొంగబ్బాయి, ముప్పిడి సత్యనారాయణ, మరిపిరెడ్డి శ్రీను,కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు,యాళ్ల ఏసు,వైఎస్ఆర్సిపి నాయకులు,ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## భక్తి శ్రద్ధలతో లక్ష తులసీ పూజ



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 27;** ధనుర్మాసం సందర్భంగా చింతలూరు శ్రీ నూకాంబికా బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ ధన్వంతరీ స్వామివారి ఆలయ సముదాయంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి శనివారం లక్షతులసి అర్చన నిర్వహించారు. బ్రాహ్మణ సంఘంబ ప్రెసిడెంట్ పెద్దింటి శ్రీనివాసు,కూచిభోట్ల నాగేంద్ర కుమార్, పాలంకి నరసింహ రావు, గూడూరి వేంకట రమణ మూర్తి బ్రహ్మత్వంలో బ్రాహ్మణ పెద్దల సహకారాలతో ఈ లక్ష తులసీ పూజా కార్యక్రమం నిర్వహించారు.ప్రముఖ వేదపండితులు రాళ్ళపల్లి శర్మ ఆధ్వర్యంలో స్వామి వారి దివ్య కళ్యాణం జరిపారు. భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## సురవరం,గరికబంధ గ్రామాల్లో మంచినీటి సదుపాయం ప్రారంభం



**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, డిసెంబర్ 27:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం లకవరపేట పంచాయతీకి చెందిన సురవరం, గరికబంద గ్రామాల్లో పంచాయితీ మరియు ఎంపీపీ నిధుల ద్వారా స్థానిక సర్పంచ్ కంకిపాటి వీరేంద్రప్రసాద్ బోరుకు మోటార్ ఏర్పాటు చేసి మంచినీటి సదుపాయం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.బోరుకు మోటార్ ద్వారా గ్రామాల ప్రజలకు శుభ్రమైన, సరిపడా నీటి కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ కు ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## షిర్డీ సాయి విద్యార్థులకు ఎమ్మెల్యే బండారు అభినందనలు



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 27;** క్లాట్-2026 (కామన్ లా అడ్మిషన్ టెస్ట్)లో ప్రతిభ కనబరిచిన ఆలమూరు మండలం చెముడులంక శ్రీ షిర్డీ సాయి విద్యా సంస్థలకు చెందిన ఈశ్వర్ విద్యాలయ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులను శనివారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించారు.ఈ కళాశాలలో హ్యుమానిటీ ( సోషల్ సైన్స్) చదువుతున్న ఏడుగురు విద్యార్థినులు లక్షలాది మందితో పోటీ పడి జాతీయ లా యూనివర్సిటీలలో చదువుకోవడాని అర్హత సాధించారు.గ్రామీణ ప్రాంతంలో ఈ మహిళా కళాశాల ప్రారంభిన మూడు సంవత్సరాల నుంచి ఇటువంటి ఫలితాలు సాధించడానికి కృషి చేస్తున్న విద్యాసంస్థల అధినేత ఉమారాణిని ఎమ్మెల్యే బండారు అభినందించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థినులలో కె.నవ్య ఫణి శ్రీ (పలివెల),జి.షైనీ ప్రియా (నర్సిపూడి),డి. భాను శ్రీ (దుళ్ళ),ఎండి తసీన్ (రావులపాలెం),ఎస్.చైతన్య (వాడపల్లి),టి.హరిత (మూలస్థానం),ఎం మనస్విని(ఆలమూరు)లు ఉన్నారు.

## పంచాయతీ అభివృద్ధి అధికారుల సంఘం జాయింట్ సెక్రటరీగా నేతల విజయ్ కుమార్ ఎన్నిక

**పెన్ పవర్ ఉంగుటూరు । నవంబర్ 27**

ఏలూరు జిల్లా పంచాయతీ అభివృద్ధి అధికారుల సంఘం ఎన్నికలు శనివారం ఏలూరులో ఘనంగా నిర్వహించారు. సంఘ గౌరవ అధ్యక్షులు వి.జి.ఎం.ఆర్ కృష్ణారావు, మాజీ అధ్యక్షులు పగడం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులుగా వై.యు.యం. సూర్యకుమార్, జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా డి. శ్రీనివాస్ చౌదరి ఎన్నికయ్యారు. జిల్లా ఉపాధ్యక్షులుగా యం.ఎస్.ఇ.జి.యన్.వి వెంకట్రావు, కె.వి.ఎల్ తనూజ, యన్. మణి కుమారి బాధ్యతలు చేపట్టారు. జనరల్ సెక్రటరీగా బి.హెచ్. కృష్ణంరాజు, కోశాధికారిగా పి. ధర్మ గోవిందు ఎన్నికయ్యారు. జాయింట్ సెక్రటరీలుగా నేతల విజయ్ కుమార్ (నారాయణపురం పంచాయతీ అభివృద్ధి అధికారి), ఆర్. కుమార్ ఎన్నికయ్యారు. సెక్రటరీలుగా ఆర్. సాయికృష్ణ, పి. రవీంద్రబాబు, ప్రచార కార్యదర్శులుగా ఐ. గౌతమి దుర్గ, శ్రీ వి. వెంకట ధర్మారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు పంచాయతీ అభివృద్ధి అధికారుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.



# ప్రజలను భయభ్రాంతులు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు

- నల్లజర్ల మండలం ఈస్ట్ చోడవరంలో జంతుబలి నిందితులు అరెస్టు
- జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 27**
ఎవరైనా ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ హెచ్చరించారు.
తూర్పు గోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, ఈస్ట్ చోడవరం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఫ్లెక్సీ ముందు మేకను బహిరంగంగా వధించిన నిందితులను జిల్లా పోలీసులు 24 గంటలలోపే అరెస్టు చేసి, నడిరోడ్డుపై నడిపించినట్లు.
ఆయన తెలిపారు. ఈనెల 26వ తేదీన రాత్రి 8 గంటలకు, నల్లజర్ల మండలం, ఈస్ట్ చోడవరం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు కొండ బత్తుల సాధు, పొట్టి నవీన్, కనికెళ్ల రవి, అక్కల యేసు, దొడ్డిగర్ల రాజేష్, కత్తుల రమేష్, ఉసురుమర్తి పెద్ద సాయి కుమార్ లను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. వీరు ఆరోజు ఈస్ట్ చోడవరం గ్రామంలో ద్వేషపూరిత రెచ్చగొట్టే భాషతో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఫ్లెక్సీని ఏర్పాటు చేసి, ఆ ఫ్లెక్సీ ముందు బహిరంగంగా ప్రజలందరూ చూస్తుండగా ఒక మేకను వధించారన్నారన్నారు. సమాచారం తెలుసుకున్న వెంటనే, నల్లజర్ల పోలీస్ స్టేషన్ సీఐ తన సిబ్బందితో, కొవ్వూరు సబ్-డివిజన్ బలగాలతో ప్రత్యేక బృందాలతో సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారన్నారు.నల్లజర్ల మండలం, ఈస్ట్ చోడవరం గ్రామ పంచాయతీ కార్యదర్శి కొడూరి శ్రీనివాసరావు ఇచ్చిన నివేదిక ఆధారంగా, క్రైమ్ నెంబర్ 246/2025 196, 351(2) బీఎన్ఎస్, జంతువుల పట్ల క్రూరత్వాన్ని నివారించే చట్టం, 1960లోని సెక్షన్ 11( ఐ ) ఆయుధాల చట్టం, 1959లోని సెక్షన్ 27(1) కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.
నిందితులను అరెస్టు చేసి పోలీసు కస్టడీలోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుండి నాటుసారా కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు.నిందితులను జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపే నేపథ్యంలో, నిందితులను నడిరోడ్డుపై నడిపించుకుంటూ తీసుకెళ్లమన్నారు.
అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈస్ట్ చోడవరం గ్రామంలో పోలీసు పికెట్ ఏర్పాటు చేసామని, ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగా ఉందన్నారు.

## తెదేపా వీరాభిమాని నూతన కారు నడిపిన బొడ్డు వెంకటరమణ చౌదరి..



**కోరుకొండ, పెన్ పవర్, డిసెంబర్ 27:** తెలుగుదేశం పార్టీ వీరాభిమాని నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు పుప్పాల వెంకటరత్నం నూతన కారును బొడ్డు వెంకటరమణ చౌదరి నడిపారు.ఈ సందర్భంగా కారులో ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంటే కేశవరావు, గంగిశెట్టి చంటిబాబు ఉన్నారు. ఈ సందర్భంగా పుప్పాల వెంకటరత్నం మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో పాల్గొనడానికి తన కారును ఉపయోగిస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తన నూతన కారును బొడ్డు వెంకటరమణ చౌదరి చేతుల మీదుగా ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో బొడ్డు వెంకటరమణ చౌదరి

**కోరుకొండ, పెన్ పవర్, డిసెంబర్ 27:**కోరుకొండ మండలం బురుగుపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రూడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఉదయం నుంచి ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజల నుంచి పలు సమస్యలపై అర్జీలు స్వీకరించారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా కొన్ని సమ
స్యలను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్ని అంశాలపై సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, త్వరితగతిన పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## కోరుకొండ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..



**కోరుకొండ, పెన్ పవర్, డిసెంబర్ 27:** కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఉదయం నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ విద్య, వైద్యం, త్రాగునీరు, సాగునీరు, రోడ్లు, డ్రైనేజీలు, సంక్షేమ పథకాలు వంటి పలు సమస్యలపై ప్రజల వద్ద నుండి పలు అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మరికొన్ని సమస్యలను సంబంధింత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం,బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 27**:మండల కేంద్రమైన ఆత్రేయపురం గ్రామం లోని కోటేరు పుంత వద్ద పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 1,720 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఎస్. రాము తెలిపారు.శుక్రవారం రాత్రి పోలీసులకు అందిన సమాచారంతో ఎస్సై ఎస్. రాము నేతృత్వంలో పోలీసులు కోటేరు పుంత ప్రాంతంలో దాడులు నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను వ్యక్తులనుపట్టుకొని వారి వద్ద ఉన్న నగదును స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు ఎవరైనా ఇలాంటి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# మంత్రి సంధ్యారాణికి కృతజ్ఞతలు. జగదీశ్వరి




**గోపాలపురం/పోలవరం, పెన్ పవర్, డిసెంబర్ 27.**రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర క్రీడా సాధికారిక సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్ లు కొనియాడారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జగదీశ్వరి మాట్లాడారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి మారుమూల గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయం అన్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలోని ఐటిడిఏ లకు 13.70కోట్ల నిధులు మంజూరు చేయడం ఆనందదాయకం అన్నారు. అలాగే రాష్ట్రంలోని గిరిజన రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి 90 శాతం సబ్సిడీ పై వ్యవసాయ వస్తువులను అందిస్తున్నట్లు తెలిపారు అన్నారు. అందులో వ్యవసాయానికి ఉపయోగించే ట్రాక్టర్లు, మినీ ట్రాక్టర్లు, ట్రక్కులు, ఆయిల్ ఇంజనులతో పాటు పండించిన పంటను సురక్షితంగా దాచుకోవడానికి టార్పాయిన్లు అందించనున్న మ న్నారు. అలాగే గిరిజన గ్రామాల్లో పశు సంపాదన అభివృద్ధి చేయాలనే సదుద్దేశంతో గోకులాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పశువులను పెంచడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందడానికి అవకాశం ఉంటుందని జగదీశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి లోకేష్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏకీకృత కుటుంబ సర్వే ప్రారంభం



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 27;**మండలంలోని పెనికేరు లో ఏకీకృత కుటుంబ సర్వేను డిప్యూటీ ఎంపీడీవో ఎస్.వీర్రాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వే ద్వారా సచివాలయ సిబ్బంది ప్రతి కుటుంబం యొక్క నాలుగు అంశాలపై వివరాలు నమోదు చేస్తారన్నారు. అవి ప్రాథమిక, సామాజిక, ఆర్థిక, పురోగతి వివరాలను సర్వే యాప్ లో నమోదు చేసి భవిష్యత్తు పథకాలకు ఈ సమాచారం అందజేయనున్నారు. ఈ సర్వే వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు, సర్టిఫికెట్ల జారీ సులభతరం, పారదర్శకత పాలన అందుబాటు, ప్రోయాక్టివ్ సర్వీస్, డేటా భద్రత ఉంటుందన్నారు. సిబ్బంది వచ్చినప్పుడు మీ ఆధార్ కార్డు మొబైల్ ఫోన్ ఓటిపి కోసం సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ ఏకీకృత సర్వే ద్వారా ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్ లో కొత్త అధ్యాయాన్ని ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రారంభిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వై.అయ్యన్న, వివిధ శాఖల సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారులు ధ్వంసం చేస్తే చర్యలు-ఎంపిడివో ఏ రాజు.




**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 27;**ట్రాక్టర్ల దమ్ము చక్రాలతో రూ. కోట్లు వెచ్చించి నిర్మించిన రోడ్లను ధ్వంసం చేస్తే ట్రాక్టర్ యజమానులపై కఠిన చర్యలు తప్పవని ఎంపిడిఒ ఎ..రాజు హెచ్చరించారు. నర్సిపూడి, నవాబుపేట, పెనికేరు, కలవచర్లలలో ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో ట్రాక్టర్లు దమ్ముచక్రాలతో జరిగే నష్టాలను వివరిస్తూ ట్రాక్టర్ యజమానులు, రైతులకు ప్రత్యేక అవగాహనా సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్, ఎస్ఐ జి.నరేష్, ఆర్అండ్ బి డిఇ సూర్యనారాయణ, పలువురు అధికారులతో కలిసి ఆయన పాల్గొని వివరించారు. దమ్ము చక్రాలతో రోడ్లుపై వెళ్లడంవల్ల ఎంతో ఖరీదైన రోడ్లు ధ్వంసమైపోతున్నాయని ఈ విషయాన్ని రైతులు, ట్రాక్టర్ యజమానులు గుర్తించి సహకరించాలని కోరారు. ట్రాక్టర్ దమ్ము చక్రాలకు పట్టీలు వేయడం ద్వారా రోడ్లు ధ్వంసం కాకుండా కొంతమేర కాపాడుకోవచ్చునని సూచించారు. ఈ విషయాలను విస్మరించి దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు రోడ్డుపైకి వస్తే ఉపేక్షించేది లేదన్నారు. తక్షణం కేసులు నమోదు చేస్తామని, ముఖ్యంగా డ్రైవర్ లైసెన్స్ రద్దు చేస్తామని, రూ.10వేల జరిమానా విధిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్ దునే స్వామి నాయుడు, సర్పంచ్ కండిబోట్ల శ్రీను, ఎంపిటిసి సభ్యుడు మేడిశెట్టి సుబ్బారావు, కార్యదర్శి దేవిశ్రీ శబరి, ప్రతినిధులు, నాయకులు

# కోడిపందాలపై దాడి

- ఆరుగురి అరెస్టు, రూ.40,500 నగదు స్వాధీనం

**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబరు 27:** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం బలభద్రపురం గ్రామం పామాయిల్ తోటలో శుక్రవారం అర్ధరాత్రి కోడిపందాలు జరుగుతున్నట్లు పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజుకు వచ్చిన సమాచారం మేరకు జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాథరావు తన సిబ్బందితో కలిసి దాడి చేశారని జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దాడిలో ఆరుగురు పందెంరాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రెండు కోళ్లు, రెండు కత్తులు, రూ.40,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదుచేసి నింధితులను కోర్టులో హాజరుపరుస్తామని తెలిపారు

## కోడిపందాలు, పేకాట, గుండాట నిర్వహిస్తే చర్యలు తప్పవు- జగ్గంపేట ఎస్ఐ రఘునాథరావు



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబరు 27 :** సంక్రాంతి పండుగ వచ్చిందని జగ్గంపేట మండల గ్రామాల్లో ఎక్కడైనా కోడిపందాలు, పేకాట, గుండాట తదితర జూదాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాథరావు హెచ్చరించారు. శనివారం ఆయన పెన్ పవర్ ప్రతినిధితో మాట్లాడారు. ఎక్కడైనా కోడిపందాలు, పేకాట, గుండాట జరిగినట్లు తెలిస్తే తమకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. జూదాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా సరే సహించబోమన్నారు. సంక్రాంతి పండుగ కుటుంబసభ్యులతో సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడరాదన్నారు. సుదూర ప్రాంతాల నుంచి పండుగకు సొంతూళ్లకు వచ్చే ప్రజలు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. అలాగే పండుగకు ఇతర ప్రాంతాలకు ఊరెళ్లే ప్రజలు పోలీస్ స్టేషన్లో తెలిపితే ఆ ఇంటి చుట్టుపక్కల గస్తీ ముమ్మరం చేస్తామన్నారు. చోరీలు జరగకుండా పోలీసులతో పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని ఎస్ఐ రఘునాథరావు తెలిపారు.

## ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

- తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు



**కూనవరం,పెన్ పవర్,డిసెంబర్ 27.**రంపచోడవరం నియోజక వర్గం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పై అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని టీడీపి మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు అన్నారు.తెదేపా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి,ఎమ్మెల్సీ అనంత బాబు ఎమ్మెల్యే పై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే పై తప్పుడు ప్రచారం చేయడం తగదని అన్నారు.గత ప్రభుత్వంలో శంకుస్థాపనలు చేసిన రహదారి పనులు ఒక్కటి కూడా మంజూరు కాలేదని,అవి శంకుస్థాపనలకే పరిమితమయ్యాయని తెలిపారు.మీరు మంజూరి చేసి వదిలేసిన పనులు ఇప్పుడు ముందుకు సాగుతున్నాయని అన్నారు.అభివృద్ధి పథంలో నియోజకవర్గం ముందుకు తీసుకు వెళ్తుంటే,అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు మాటలు మాట్లాడుతున్నారన్నారు. ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం చేస్తే ఇకపై సహించెందలేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తోటకూరి వెంకటేశ్వరరావు,ఉపాధ్యక్షులు చెలికాని ఉమామహేశ్వరరావు, మోసం రాము,ఎస్.కె రసూల్, ముప్పనబోయన నాగరాజు,రైతు సంఘం అధ్యక్షులు లంబు వాసు,బండారు శివయ్య,కారం రత్తయ్య,బోడా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## భట్టీశ్వరుని అన్నాభిషేక మహోత్సవానికి ఆహ్వానం

- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,కొత్తపేట జనసేన ఇన్చార్జ్ శ్రీనివాస్ లకు ఆహ్వాన పత్రికలు అందించిన భక్త బృందం



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 27;**దక్షిణ భారతదేశంలోనే ఏకైక ఆలయంగా ప్రసిద్ధి చెందిన ఆలమూరు శ్రీ భట్టి విక్రమార్కేశ్వర స్వామి వారి ఆలయంలో భట్టీశ్వర స్వామి వారికి వచ్చే జనవరి 3వ తేదీ ధనుర్మాస ఆరుద్రా నక్షత్రం సందర్భంగా జరగనున్న అన్నాభిషేక మహోత్సవానికి తరలి రావాలని కోరుతూ భక్త బృందం సభ్యులు శనివారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట జనసేన ఇన్చార్జి బండారు శ్రీనివాస్ లకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఏటా ధనుర్మాస ఆరుద్రోత్సవం సందర్భంగా స్వామివారికి అన్నాభిషేకం నిర్వహించడం జరుగుతుందని, అనంతరం భారీ అన్నసంతర్పణ జరుగుతుందని దక్షిణ భారతంలో ఏకైక ఆలయంగా విరాజిల్లుతున్న ఈ ఆలయంలో అన్నాభిషేకం దర్శించుకోవడం అత్యంత ఫల ప్రదాయకమని ఆలయ అర్చకులు కాళ్ళకూరి సూరి పండు ఆలయ విశిష్టత గురించి వారికి వివరించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాణాధికారి నరేంద్రకుమార్, భక్త బృందం పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:editorpenpower @gmail.com

# సాంస్కృతిక , కళా రంగ వికాసానికి ప్రభుత్వం పెద్దపీట

**మంత్రి కందుల దుర్గేష్**

**అట్టహాసంగా ప్రారంభమైన ఆర్ఎంసి కార్నివాల్**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ డిసెంబర్ 27**

సాంస్కృతిక రాజధానిగా పేరుగాంచిన నగరంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కార్నివాల్ నిర్వహించుకోవడం సంతోషదాయకమని రాష్ట్ర పర్యటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.రెండు రోజుల పాటు నగరంలో నిర్వహిస్తున్న ఆర్ఎంసి కార్నివాల్‌ను శనివారం సుబ్రహ్మణ్య మైదానం నందు ఘనంగా ప్రారంభించారు.కళ్లు మిరుమిట్లు గొలిపే కాంతుల మధ్య “ఫుడ్ మ్యూజిక్ ఫన్” థీమ్‌తో ఏర్పాటు చేసిన మ్యూజిక్ కన్సర్ట్స్, విభిన్న రకాల ఫుడ్ స్టాళ్లు, చిన్నారులకు వినోదాన్ని పంచే ఆటలు, సెల్ఫీ బూత్‌లు సందర్శకులను విశేషంగా ఆకర్షించాయి. ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్ , శాసన సభ్యులు తదితరులు స్టాళ్లను సందర్శించి సంప్రదాయ వంటకాలను రుచి చూశారు. అనంతరం సంగీత కళాకారుల ప్రదర్శనలను ఆసక్తిగా . ఈ కార్నివాల్ నగరానికి పండుగ శోభను తీసుకువచ్చిందని అభివర్ణించారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు కుటుంబ సమేతంగా ప్రజలందరూ పాల్గొని ఆనందించేలా నగరపాలక సంస్థ ఈ వేడుకలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆంధ్రా రుచులతో పాటు స్థానిక కళాకారులను ప్రోత్సహించే విధంగా స్టాళ్లను ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు.

కళల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కళలను , కళాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు అన్ని చర్యలు తీసుకుంటున్నారని మంత్రి తెలిపారు. ఇదే స్ఫూర్తితో 2027 పుష్కరాల వరకు ప్రతినెలా నగరంలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం రాజమహేంద్రవరానికి ఉన్న గత వైభవాన్ని నిలబెట్టుకుందామని మంత్రి పిలుపునిచ్చారు. అలాగే ఆనం



కళాకేంద్రంలో గతంలో నిర్వహించిన నంది నాటకోత్సవాల వంటి కార్యక్రమాలను మళ్లీ ప్రారంభించి, కళాకారులకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ , సాంస్కృతిక రాజధానిగా పేరుగాంచిన రాజమహేంద్రవరంలో కళలు, కళాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. .

ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, ఆర్డీఓ ఆర్. కృష్ణ నాయక్, అడిషనల్ ఎస్పీ డి. మురళీకృష్ణ, ఆర్ఎంసి అడిషనల్ కమిషనర్ పి.వి. రామలింగేశ్వర్, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ దాసరి ప్రియా సౌజన్య, ఏపీ శెట్టిబలిజ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు యేసు, ఇతర అధికారులు మరియు పెద్ద సంఖ్యలో నగర ప్రజలు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ క్షుణ్ణంగా పరిశీలించిన టిడిపి శ్రేణులు



**గాజువాక పెన్ పవర్, డిసెంబర్ 27 :**పేదల పక్షాన 5 రూపాయలకే కడుపునిండా అన్నం పెడుతున్న అన్న క్యాంటీన్ ని సందర్శించారు .అక్కడ ప్రతి ఒకరు కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్నాం, అలాగే వృద్ధులకు, వికలాంగులకి ఇంకా మంచి సేవలు అందిస్తున్న అన్నా క్యాంటీన్ సిబ్బందితో పాలు పంచుకోవడం జరిగింది, అలాగే ఒక సోదరుడితో మీకు ఇక్కడ భోజన సదుపాయాలు ఎలా ఉన్నాయి, అని అడిగితే ఆ వికలాంగు సోదరుడు మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు దేవుడు తో సమానం, వంద కాలాలపాటు ఆరోగ్యంగా ఉండాలని, గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు పది కాలాలపాటు ఆందరికి తోడుగా నిరంతరం గాజువాక అభివృద్ధి తో పాటు మాలాంటి పేదవారు పక్షాన గాజువాక శాశ్వత శాసనసభ్యుడుగా ఉండాలంటూ ఆ భగవంతుడు కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలంటూ చాలా సంతోషం వ్యక్తం చేశారు, సంక్షేమం, అభివృద్ధి, తో పాటు రాబోయే నూతన సంవత్సరానికి రాష్ట్రంలో పేద ప్రజల కొరకు కార్మికుల కొరకు ఇంకా ఎన్నో అన్న క్యాంటీన్ ఓపెన్ చేస్తున్నందుకు అక్కడున్న ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు .

## కూటమి పాలనలో అభివృద్ధి సంక్షేమం పరుగు:ఎమ్మెల్యే పల్లా



**గాజువాక: పెన్ పవర్ , డిసెంబర్ 27:**కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతుంది అని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు,నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అన్నారు.గ్రేటర్ విశాఖను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు.జీవీఎంసీ 70 వ వార్డు,శ్రీనివాస నగర్ లో సుమారు 6.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ ఉరుకూటి చశీదుతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వార్డు అధ్యక్షుడు చట్టి గోపి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే,మేయర్ మాట్లాడుతూ గ్రేటర్ పరిధిలోని అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు.ప్రజల అవసరాలకు తగ్గట్టుగా పనులు చేస్తున్నామని అన్నారు.విశాఖ నగరం అన్ని రంగాల్లో దూసుకుపోతుశీదని ఇందుకు ఇటీవల వరుసగా అవస్తున్న పెద్ద పెద్ద సంస్థలే కారణమని అన్నారు.ప్రతి వార్డును మోడల్ గా తీర్చిదిద్దేశీదుకు చర్యలు చేపట్టామని తెలిపారు.కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్,వార్డు నాయకులు కొయిలాడ శంకరరావు,ఆడారి రామకృష్ణ,కృష్ణంరాజు,జెడ్సి శేషాద్రి,మురళీదేవి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతను మోసం చేసిన కూటమి ప్రభుత్వం :ఎ ఐ వై ఎఫ్ తీవ్ర విమర్శలు

- జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి
- నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలి




**విశాఖ, దక్షిణం ,పెన్ పవర్,డిసెంబర్ 27:** నిరుద్యోగ యువతకు నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి చెల్లిస్తామని ఎన్నికల సమ యంలో హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి 19 నెలలు గడుస్తున్నా ఆ హామీని అమలు చేయడంలో పూర్తిగా విఫల మైందని అఖిల భారత యువజన సమాఖ్య ఎ ఐ వైఎఫ్ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి కెంగువ అచ్చుత రావు తీవ్రంగా విమర్శిం చా రు.ని రుద్యోగ సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరస నగా శనివారం మద్దిలపాలెం ఏయూ ఆర్చ్ వద్ద ఏ ఐ వై ఎఫ్× ధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించ డంలో ప్రభుత్వం చేతులెత్తేసిందని ఆరోపిం చారు. నిరుద్యోగులకు నిధులు లేవని చెప్పే ముఖ్యమంత్రి, అమరావతి ఆవకాయ ఫెస్టివ ల్‌కు రూ.5 కోట్లు, సోషల్ మీడియా ప్రచారాలకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం అన్యా యమని మండిపడ్డారు.

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని గొప్పగా ప్రకటించిన ప్రభుత్వం, డిసెంబర్ 19 నెలల్లో ఎన్ని ఉద్యోగాలు కల్పించిందో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లాలో బీసీ, ఎస్సీ వర్గాల నిరుద్యోగు లు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నా ఇప్పటివరకు ఒక్క రుణం కూడా మంజూరు కాలేదని తెలిపారు. 202526 సంవత్సరానికి సంబంధించిన స్వయం ఉపాధి రుణ పథకాల ను తాత్కాలికంగా నిలిపివేశామని బీసీ కార్పొరే షన్ అధికారులు వెల్లడించారని చెప్పారు.

తక్షణమేరాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ భృతి చెల్లించడంతో పాటు, రుణాలను మంజూరు చేసి యువతను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జనవరి 1వ తేదీన జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోతే, జనవరి నెలలో పెద్ద ఎత్తున యువకులను సమీకరించి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు మధు రెడ్డి, కెల్లా రమణ, రాజు, మురళి, లక్ష్మణ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 31నే పింఛన్ల పంపిణీ

- జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**పాడేరు, పెన్ పవర్,డిసెంబర్ 27 :** సామాజిక పింఛన్దిదారులకు రాష్ట్రప్రభుత్వం నూతన సంవత్సర కానుకను ప్రకటించింది. జనవరి 1కి బదులుగా ఒక రోజు ముందుగా ఈ నెల 31నే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేయనున్నట్టు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 7 గంటల నుంచి గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్ళకు వచ్చి పింఛన్లను అందజేస్తారని తెలిపారు. డిసెంబర్ నెలకు గాను నగదు 30వ తేదీన బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగు తుందని, సంబంధిత సచివాలయ సిబ్బంది నగదు విత్‌డ్రా చేసుకొని పింఛన్ల పంపిణీకి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

## భీమిలి నియోజకవర్గంలో పశుపోషణకు భారీ ప్రోత్సాహం

- రూ.2.23 కోట్లతో 112 పశువుల షెడ్ల ప్రారంభం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 27 :**రైతాంగం ఆర్థికంగా బలోపేతం కావడమే లక్ష్యం గా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమ లు చేస్తోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివా సరావు తెలిపారు. ఆనందపురం మండలం ఎల్.వి.పాలెం గ్రామంలో రూ.2 లక్షల వ్యయం తో నిర్మించిన పశువుల షెడ్‌ను శనివారం ఆయ న ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాడి పరిశ్రమ ద్వారా గ్రామీణ రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం పశువుల షెడ్ పథకానికి శ్రీకారం చుట్టిందన్నా రు. ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన రైతు లకు ఒక్కో పశువు షెడ్‌కు గరిష్టంగా రూ.2 లక్ష ల వరకు ఆర్థిక సహాయం అందజేస్తున్నామని చెప్పారు.భీమిలి నియోజకవర్గ పరిధిలోని ఆనందపురం, పద్మనాభం, భీమిలి రూరల్ మండలాల్లో మొత్తం 112 పశువుల షెడ్ల నిర్మాణానికి రూ.2.23 కోట్ల నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహకాలను రైతులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కోరారు.

పశువుల మేత పెంపకానికి అవసరమైన విత్త నాలు, ఎరువులపై



నూరు శాతం సబ్సిడీ అం దిస్తున్నామని, ఈ అవకాశాన్ని రైతులు సద్వి ని యోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జానకి, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, బమ్మిడి ఉమ, లొడగల వెంకట్రావు, తమ్మిన అప్పలరా జు, లొడగల వెంకట రమణ, తారక్ తదితరులు పాల్గొన్నారు.

## సృష్టి వరల్డ్ స్కూల్లో రెండవ రోజు ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



**కూర్మన్నపాలెం: పెన్ పవర్, డిసెంబర్ 27:**ఇగ్నిటియా 2025 క్లైమినేషన్ ఎస్ టి ఈ ఎమ్ ఇన్ యాక్షన్ మైండ్స్ ఇన్ మోషన్‌అనే థిమ్ తో ఇగ్నిటియా 2025 రెండవ రోజు ఎగ్జిబిషన్ యొక్క గొప్ప ముగింపుగా గణితం మరియు సైన్స్ ప్రాజెక్టులు, డిజైన్ థింకింగ్ సవాళ్లు మరియు విద్యార్థుల నేతృత్వంలోని వినూత్న పరిష్కారాల స్ఫూర్తిదాయక ప్రదర్శనను గుర్తించింది. ఈ ప్రదర్శనలు అభ్యాస ప్రదేశాల గుండా నడిచిన ప్రతి విద్యార్థిలో ఉత్సుకత, సృజనాత్మకత మరియు లోతైన మేధోమథనాన్ని రేకెత్తించాయి.

2వ రోజు విద్యార్థిని విద్యార్థులను ఉత్తేజపరచడమే కాకుండా, సందర్శకులు మరియు ఉపాధ్యాయుల మనస్సులను ఉత్తేజపరిచాయి, ఇది ఈవెంట్‌కు మించి పెరుగుతూనే ఉంటుంది.

ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో ఆకర్షింపదగ్గ ముఖ్యమైన ప్రదర్శనలు ఇగ్నిటియా 2025 రెండు రోజుల కార్యక్రమం 1వ రోజు రీకాల్ మరియు మొత్తం ప్రభావం 2వ రోజు అంతటా ప్రదర్శించబడిన 300+ ప్రదర్శనలు, సైన్స్, గణితం మరియు అనువర్తిత డొమైన్‌లను కవర్ చేస్తాయి 1వ రోజు 100+ సైన్స్ ప్రదర్శనలు, జీవశాస్త్రం, భౌతిక శాస్త్రం మరియు ఇంటర్ డిసిప్లినరీ లెర్నింగ్ ప్రాంతాలు 250+ విద్యార్థి ప్రదర్శనకారులు ప్రాజెక్ట్‌లతో సహా రెండు రోజులలో చురుకుగా పాల్గొన్నారు, బలమైన సంభావిత స్పష్టత మరియు ప్రదర్శన నైపుణ్యాలను ప్రదర్శించారు.

1వ రోజు 250+ శిక్షణ పొందిన విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించారు. లోతైన భావన అవగాహన

స్పష్టమైన డాక్యుమెంటేషన్ మరియు బ్యాకెండ్ చార్ట్‌లు

సూత్రాలు మరియు అనువర్తనాలను వివరించడంలో విశ్వాసం

రెండు రోజులలో 1 నుండి 10వ తరగతి వరకు 2000+ మంది విద్యార్థులు సందర్శించిన ప్రయోగాత్మక సైన్స్ అభ్యాసం అనుభవపూర్వక మరియు అనువర్తన-ఆధారిత అభ్యాసాన్ని నిర్ధారించే మోటరైజ్డ్, క్రియాత్మక మరియు పని నమూనాలను ప్రదర్శించారు డిజైన్ ఆలోచన, సమస్య పరిష్కారం మరియు పాఠ్యపుస్తక భావనల నిజ జీవిత అనువర్తనంపై బలమైన ప్రాధాన్యత సైన్స్, గణితం మరియు ఎటిఎల్ బృందాలచే అంకితమైన సహకారం మరియు అమలు, నిర్ధారిస్తుంది సున్నితమైన సమన్వయం మరియు ప్రభావవంతమైన అభ్యాస అనుభవాలు

విద్యార్థులు ఏమి అభ్యసించారని ప్రీ-ఎగ్జిబిట్ లెర్నింగ్ । 3-రోజుల స్టెమ్ వర్క్‌షాప్ ప్రభావం

ప్రదర్శనకు ముందు 3-రోజుల ఇంటెన్సివ్ వర్క్‌షాప్ నిర్వహించబడింది

2000+ విద్యార్థులకు గ్రౌండ్‌వర్క్ లెర్నింగ్‌లో పాల్గొనడానికి సమాన అవకాశం ఇవ్వబడింది, వీటిలో ఇవి ఉన్నాయి:

వర్క్‌షీట్‌లను సిద్ధం చేయడం

భావాలను గమనించడం మరియు డాక్యుమెంట్ చేయడం

250+ స్టెమ్ ప్రదర్శనల నుండి అభ్యాసాలను రికార్డ్ చేయడం

విద్యార్థులకు అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ శిక్షణ ఇచ్చింది, వారి ఇగ్నిటర్లు మరియు ఉత్ప్రేరకాలను సులభతరం చేసేవారు మద్దతు ఇచ్చారు

వర్క్‌షాప్ వీటిని నిర్ధారించింది ప్రదర్శనకు ముందు భావన సంసిద్ధత, ప్రదర్శన సందర్శనల సమయంలో అర్థవంతమైన నిశ్చితార్థం,అభ్యాసం, పరిశీలన మరియు అనువర్తనం మధ్య బలమైన కొనసాగింపు, సైన్స్ మరియు గణితం అంతటా మోటారు చేయబడిన, క్రియాత్మకమైన మరియు పని చేసే నమూనా,డిజైన్ ఆలోచనా దశల స్పష్టమైన ప్రదర్శన, సమస్య గుర్తింపు,ఆలోచన మరియు ఆవిష్కరణ, సాంకేతికత యొక్క అనువర్తనం,స్కేలబుల్ మరియు ఆచరణాత్మక పరిష్కారాలు డాక్యుమెంటేషన్, బ్యాకెండ్ చార్ట్‌లు మరియు భావన వివరణపై బలమైన ప్రాధాన్యత

మొదటి రోజు పునశ్చరణ । సైన్స్ ఎగ్జిబిషన్

జీవశాస్త్రం । జీవ శాస్త్రాలు

మానవ శరీర వ్యవస్థలు, కీలక అవయవాలు, క్రియాత్మక ఊపిరితిత్తుల నమూనాలు మరియు అభిజ్ఞా శాస్త్ర ప్రదర్శనలు

రోజువారీ జీవితం మరియు శ్రేయస్సుకు అనుసంధానించబడిన శరీర నిర్మాణ శాస్త్రం మరియు శరీరధర్మ శాస్త్రాన్ని నేర్చుకోవడం,భౌతిక శాస్త్రం । చలనం, కాంతి, విద్యుత్, విద్యుదయస్కాంతత్వం & అవగాహన, పెరిస్కోప్, పిన్‌హోల్ కెమెరా, న్యూటన్ కలర్ డిస్క్, దృష్టి నిలకడ, ఆప్టికల్ భ్రమలు విద్యార్థులు ప్రతిబింబం, వక్రీభవనం, చలనం, విద్యుత్ మరియు విద్యుదయస్కాంతత్వం మరియు దృశ్య అవగాహనను విశ్వాసంతో వివరించారుఇంటర్ డిసిప్లినరీ & అప్లైడ్ సైన్స్

బహుళ సైన్స్ డొమైన్‌లను ఏకీకృతం చేసే నమూనాలు

ఆవిష్కరణ మరియు ప్రయోగం ద్వారా వాస్తవ-ప్రపంచ సమస్య పరిష్కారం కీలక నిర్ణయాలుఇగ్నిటియా 2025

అభ్యాసం పాఠ్యపుస్తకాలను దాటి నిజ జీవిత అనువర్తనంలోకి మారింది విద్యార్థులు ఆలోచనాపరులు, ఆవిష్కర్తలు మరియు వివరణకర్తలుగా ఉద్భవించారు

సమాన అవకాశ అభ్యాసం ప్రతి బిడ్డ ప్రతి భావనను అన్వేషించేలా చేసింది ఎస్ టిఈఎమ్ విద్య కేవలం ఒక సంఘటనగా కాకుండా కొనసాగుతున్న మనస్తత్వంగా రూపాంతరం చెందింది

ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ పి.సుశీలా రాణి హర్షం వ్యక్తం చేసి అభినందించారు,

## 87వ వార్డ్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

- ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం



**కూర్మన్నపాలెం : పెన్ పవర్, డిసెంబర్ 27:**జివియంసి 87వ వార్డు పరిధి తిరుమల నగర్ లో కొత్తగా పైపలైన్ లు వేయుటకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ తిరుమలానగర్ లో వాటర్ పైప్ లైన్ లీక్ అవ్వడం వల్ల జీవీఎంసీ వాటర్ వృధాగా పోవడం జరుగుతుందిని దీనివల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వారిని దృష్టిలో పెట్టుకొని రోడ్ క్రాసింగ్ ప్రదేశాలలో కొత్తగా ఎమ్ ఎస్ పైపలైన్ వేయుటకు 18లక్షల 80వేల రూపాయల జీవీఎంసీ నిధులు మంజూరు చేయించి శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు విజయరామరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, బెల్లంకొండ రాజన్ రాజు ఆనంద్ కుమార్,కణితి ఈశ్వరరావు, మల్లా రాము,కడుపుట్ల శ్రీను, జాన్ రమేష్,భాగ్యలక్ష్మి,దాలయ్య, ఏటియన్ మూర్తి,కళ్యాణ్ చెక్రవర్తి, విశ్వేశ్వరరావు, పరమానందం, సన్యాసిరావు, తిరుమల నగర్ అసోసియేషన్ సభ్యులు, జీవీఎంసీ వాటర్ లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు కాఫీ రైతులకు అండగా జీసీసీ : రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**పాడేరు, పెన్ పవర్, డిసెంబర్ 27:**అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు మండలం మోదపల్లి పంచాయతీ మోదపల్లి గ్రామంలో కాఫీ రైతుల అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జీసీసీ) చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన కాఫీ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రతి రైతు తప్పనిసరిగా జీసీసీ ద్వారానే కాఫీని విక్రయించాలని సూచించారు. జీసీసీ ద్వారా కిలో పార్చ్మెంట్ కాఫీకి రూ.450, చెర్రీ కాఫీకి రూ.270, రోబస్టా చెర్రీ కాఫీకి రూ.170 ధరలు చెల్లిస్తున్నామని తెలిపారు.

అరకు ప్రాంత గిరిజనులు పండించిన కాఫీకి అంతర్జాతీయ మార్కెట్లో గుర్తింపు తీసుకురావడంలో జీసీసీ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. గిరిజన రైతులు ఆర్థికంగా బలపడేలా కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కాఫీ కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలంటూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, టీడీపీ యువ నాయకులు త్రినాధ్, మురళి, మల్లేష్, జీసీసీ మేనేజర్లు, జీసీసీ కాఫీ పులింగ్ సిబ్బంది, కాఫీ రైతులు తదితరులు పాల్గొన్నారు.